తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | సంపుటి: 2 | సంచిక: 222 | గురువారం 02 –01–2025 | పేజీలు: 08 | వెల: 5 | www.telanganamuchatlu.in

# నేను మారాను.. మీరూ మారండి

- తనను కలవడానికి వచ్చిన ఎమ్మెల్యే, మంత్రులకు సీఎం రేవంత్ దిశానిర్దేశం
- ఎమ్మెల్యేల పనితీరు, ప్రోగ్రెస్‌పై సర్వే రిపోర్టులు నా దగ్గర ఉన్నాయి
- అందరికీ ప్రోగ్రెస్ రిపోర్టు ఇస్తా
- ప్రజలందరికీ అందుబాటులో ఉండండి :సీఎం



**సీఎం రేవంత్ రెడ్డి న్యూ ఇయర్ సందర్భంగా తనను కలిసేందుకు వచ్చిన మంత్రులు, ఎమ్మెల్యేలకు ప్రభుత్వ, పార్టీపరమైన అంశాలపై కీలక సూచనలు జారీ చేశారు. ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇకపై తాను ఎక్కువ సమయం పార్టీ నాయకులకు కేటాయించనున్నట్లు, స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.**

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

న్యూ ఇయర్ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన నివాసం వద్దకు తరలివచ్చారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి నివాసం సందడిగా మారింది. అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలతో సీఎం ప్రత్యేకంగా మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యేల పనితీరుపై సర్వే రిపోర్ట్ లు తన వద్ద ఉన్నాయని, అలాగే తన రిపోర్టు కూడా తాను తెప్పించుకున్నట్లు సీఎం అన్నారు.ఎవరి ప్రోగ్రెస్ రిపోర్టు వారికి అప్పగించడం జరుగుతుందని, ప్రజలకు ప్రతి ఒక్కరు అందుబాటులో ఉండాలని సీఎం సూచించారు. ఏడాది పాలనలో తెలిసి తప్పు చేయలేదని, తెలియకుండా జరిగిన తప్పులపై చర్యలు తీసుకున్నామంటూ సీఎం అన్నారు. ఏడాది పాలనలో ఎన్నికల కోడ్ రావడంతో పూర్తి స్థాయి పాలన ఆరు నెలలు సాగినట్లుగా భావించాలని, కేవలం ఆరు నెల్లలో ప్రజా మద్దతును తమ ప్రభుత్వం సాధించిందన్నారు. ఏడాది పాలన అనుభవాలు, వచ్చే నాలుగేళ్లకు ఉపయోగపడతాయని, ప్రజా ప్రభుత్వంగా మన ప్రభుత్వం గుర్తింపు పొందేలా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సీఎం సూచించారు.

ఈ దశలో అంగన్వాడీ, డీలర్ల నియామకంలో పార్టీ నాయకులకు అవకాశం ఇవ్వాలని ఓ మంత్రి కోరగా, ఆ విషయాన్ని సీఎం తిరస్కరించినట్లు తెలుస్తోంది. ఆన్లైన్లో దరఖాస్తులు తీసుకొని, పారదర్శకంగా నియామకాలు

మిగతా 2లో



# హైదరాబాదులో పరుగులు పెట్టిన మందుబాబులు

- 1184 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు..
- తెలంగాణవ్యాప్తంగా ఘనంగా జరిగిన న్యూ ఇయర్ వేడుకలు
- డీజేలు, డ్యాన్స్‌లతో సందడి

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

పోలీసులు హెచ్చరికలు జారీ చేసినా మందుబాబులు మళ్లీ రోడ్ల మీదకు వచ్చి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పోలీసులకు చిక్కారు. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా...హైదరాబాద్‌లో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ క్రమంలో పలు చోట్ల ట్రాఫిక్ పోలీసులతో మందుబాబులు వాగ్వాదానికి దిగారు. హైదరాబాద్ వ్యాప్తంగా 1184 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. ఈస్ట్ జోన్‌లో అత్యధికంగా 236 కేసులు నమోదు కాగా.. సౌత్ ఈస్ట్ జోన్‌లో 192, వెస్ట్ జోన్‌లో 179 కేసులు, సౌత్ వెస్ట్ జోన్‌లో 179 కేసులు, నార్త్ జోన్‌లో 177 కేసులు, సెంట్రల్ జోన్‌లో 102 కేసులు నమోదైనట్టు పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా... హైదరాబాద్‌లోని వెంగళరావు పార్క్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఓ వ్యక్తి పట్టుబడ్డాడు. పోలీసుల టెస్టులో భాగంగా అతడికి 550 పాయింట్లు వచ్చినట్టు పోలీసులు నిర్ధారించారు. మరోవైపు.. రోడ్ల మీద పోలీసుల తనిఖీలను చూసిన మందుబాబులు బైక్‌లను వదిలేసి పారిపోయే ప్రయత్నం చేయడంతో పోలీసులు వారిని పట్టుకున్నారు.

# మేడ్చల్ సీఎంఆర్ కాలేజీలో ఉద్రిక్తత.. విద్యార్థినిల బాత్‌రూమ్‌లో కెమెరాలు..!

**వంట చేసే వారే వీడియోలు తీసి ఉంటారని అనుమానం**

మిగతా 2లో

# మేడ్చల్,శామీర్ పేట్‌లకు మెట్రో పొడగించాలని నిర్ణయం

- డీపీఆర్‌ను సిద్ధం చేయవలసిందిగా సీఎం ఆదేశాలు
- హైదరాబాద్ లోని ఈ ప్రాంత వాసులకు గుడ్ న్యూస్

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

నూతన సంవత్సర కానుకగా మేడ్చల్, శామీర్ పేట్ లకు మెట్రో పొడగించాలని నిర్ణయించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఇందుకు సంబంధించి డీపీఆర్‌ను సిద్ధం చేయవలసిందిగా సీఎం ఆదేశించినట్లు హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ప్యారడైజ్ మేడ్చల్ (23 కిలోమీటర్లు), జేబీఎస్ శామీర్ పేట్ (22 కిలోమీటర్లు) మెట్రో కారిడార్లకు డీపీఆర్‌ల తయారీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. మెట్రో రైల్ ఫేజ్ 2 'బి'లో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపించవలసిందిగా హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని సీఎం ఆదేశించారట. కాగా, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డితో ఈ రెండు కారిడార్లకు డీపీఆర్ తయారీ విషయంలో చర్చించి ముఖ్యమంత్రి ఈ కీలకమైన

మిగతా 2లో



# ఫార్ములా-ఈ రేస్‌లో ఒక్క పైసా అవినీతి జరుగలేదు

- మరోసారి స్పష్టం చేసిన కేటీఆర్ ,ఈ కేసులో ఏమాత్రం పసలేదు
- అవినీతి లేనప్పుడు కేసు ఎక్కడిదంటూ కేటీఆర్ ప్రశ్న
- ఏసీబీ పెట్టిన కేసులో అవినీతి లేని మొదటి కేసు ఇదేనన్నా కేటీఆర్



**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

ఫార్ములా ఈ రేసు కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో కేటీఆర్ మాట్లాడుతూ.. ఫార్ములా ఈరేస్ కేసులో తెలంగాణ హైకోర్టులో ఏ తీర్పు వస్తుందో చూద్దామన్నారు. ఇందులో అవినీతే లేనప్పుడు.. కేసు ఎక్కడది అని ప్రశ్నించారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ తప్పు అని వ్యాఖ్యలు చేశారు. ఈకేసులో ఈడీ ఎదుట ఈనెల 7న హాజరుపై తన లాయర్లు నిర్ణయిస్తారని తెలిపారు. ఏసీబీ కేసులో అస్సలు పస లేదని.. తనకు న్యాయ స్థానాలపై నమ్మకం ఉందన్నారు. ఫార్ములా ఈ కేసు లొట్టపీసు కేసు అంటూ వ్యాఖ్యలు చేశారు. ''పాపం.. నన్ను ఏదో రకంగా జైలుకు పంపాలని ప్రభుత్వం చూస్తోంది. నాపై ఇది ఆరో ప్రయత్నం.. రేవంత్‌కు ఏమీ దొరకటం లేదు'' అంటూ సెటైర్ విసిరారు. రూ. 600 కోట్ల సంగతి అటుంచితే.. ఒక్క పైసా కూడా అవినీతి లేదన్నారు.జడ్జి అడిగే ప్రశ్నలకు ఏజీ దగ్గర సమాధానం లేదన్నారు. రేసు కావాలని తాను నిర్ణయం తీసుకున్నాని.. వద్దనేది రేవంత్

మిగతా 2లో

# రైతు భరోసాను సీఎం రేవంత్ రెడ్డి విజయవంతంగా ఎగ్గొట్టారు

- రైతు భరోసాలో కోతలు పెట్టడానికి సీఎం,మంత్రులు కష్టపడుతున్నారని ఎద్దేవా
- 80 లక్షల మంది రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది
- రేవంత్ సర్కార్ పై మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్

**సంగారెడ్డి,తెలంగాణ ముచ్చట్లు:**

రాష్ట్రంలో 80 లక్షల మంది రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు రైతు భరోసాను సీఎం రేవంత్ రెడ్డి విజయవంతంగా ఎగ్గొట్టారన్నారు. రైతు భరోసాలో కోతలు పెట్టడానికి సీఎం, మంత్రులు కష్టపడుతున్నారని ఎద్దేవా చేశారు. బుధవారం సంగారెడ్డిలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మూడు పంటలకు రైతు భరోసా ఇవ్వాలని



రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారని.. కానీ ఆయనే ప్రతిపక్షంలో నేడు మాట మార్చారని వ్యంగ్యంగా అన్నారు.


మిగతా 2లో

# అల్లు అర్జున్ కేసులో మరో కీలక మలుపు..

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించిన కేసు కీలక మలుపు తిరిగింది. సంధ్య థియేటర్ దగ్గర లాఠీ ఛార్జ్ చేసిన పోలీసులపై జాతీయ మానవ హక్కుల కమిషన్ చర్యలకు ఆదేశించింది. లాయర్ రామారావు దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ చేసిన సందర్భంలో ఈ ఆదేశాలు జారీ చేసింది. నాలుగు వారాల్లో నివేదిక సమర్పించాలని డీజీపీ జితేందర్‌ను జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశించింది.

డిసెంబర్ 4, 2024న పుష్ప2 ప్రీమియర్ షోలు తెలుగు రాష్ట్రాల్లో ప్రదర్శించారు. డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటలకు హైదరాబాద్ లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లో ఉన్న సంధ్య థియేటర్ లో కూడా పుష్ప2 ప్రీమియర్ షో పడింది. ఈ షోను అభిమానులతో కలిసి వీక్షించేందుకు నటుడు అల్లు అర్జున్ సంధ్య థియేటర్‌కు వెళ్లాడు. అల్లు అర్జున్ వచ్చిన విషయం తెలుసుకున్న అభిమానులు ఒక్కసారి అతనిని చూసేందుకు




ఎగబడ్డారు.పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు అభిమానులపై లాఠీ ఛార్జ్ చేశారు. ఈ సమయంలో తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో రేవతి అనే మహిళ, ఆమె కొడుకు శ్రీతేజ్ అభిమానుల కాళ్ల కింద పడి

మిగతా 2లో

# రెండు రోజుల్లో రూ.680కోట్ల మద్యం అమ్మకాలు

- నూతన సంవత్సర వేడుకల సందర్భంగా భారీగా మద్యం అమ్మకాలు
- మద్యం అమ్మకాల ద్వారా ఎక్సైజ్ శాఖకు భారీ ఆదాయం



మిగతా 2లో

# రెండు రోజుల్లో రూ.680కోట్ల మద్యం అమ్మకాలు

- నూతన సంవత్సర వేడుకల సందర్భంగా భారీగా మద్యం అమ్మకాలు
- మద్యం అమ్మకాల ద్వారా ఎక్సైజ్ శాఖకు భారీ ఆదాయం

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం అమ్మకాల ద్వారా ఎక్సైజ్ శాఖకు భారీ ఆదాయం లభించింది. కేవలం రెండు రోజుల్లోనే రూ.680 కోట్ల మద్యం అమ్మకాలు జరగ్గా, డిసెంబర్ 31న రూ.282 కోట్ల విలువైన అమ్మకాలు, డిసెంబర్ 30న రూ.402 కోట్ల అమ్మకాలు నమోదు అయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2620 వైన్స్ షాపులు, 1117 బార్లు, రెస్టారెంట్లు, పబ్‌ల ద్వారా ఈ ఆదాయం సమకూరినట్లు ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు.
ఈ సందర్భంగా మంగళవారం రాత్రి 9 గంటల నుంచి బుధవారం ఉదయం 2 గంటల వరకు ఎక్సైజ్ శాఖ 40 ప్రత్యేక బృందాలతో దాడులు నిర్వహించింది. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వివి కమలాసన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, ఈ దాడుల్లో నాలుగు కేసులు నమోదయ్యాయి. రెండు చోట్ల 313 గ్రాముల గంజాయి పట్టుబడింది. ఒక పబ్ పరిసర ప్రాంతంలో ఇద్దరు వ్యక్తుల వద్ద డ్రగ్స్ పాజిటివ్ కేసులు బయటపడ్డాయి. నిషేధిత మద్యం, డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకోవడంలో కీలక పాత్ర పోషించిన సిబ్బందిని డైరెక్టర్ అభినందించారు.నూతన సంవత్సర వేడుకల కోసం ఎక్సైజ్ శాఖ మొత్తం 287 ఈవెంట్లకు అనుమతులు మంజూరు చేసింది. ఈ అనుమతుల ద్వారా రూ.56.46 లక్షల ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇందులో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో 243 అనుమతులు, మిగిలిన జిల్లాల్లో 44 అనుమతులు ఇచ్చారు. డిసెంబర్ 31న మంజూరు చేసిన 224 అనుమతుల ద్వారా రూ.44.76 లక్షలు వచ్చినట్లు వెల్లడించారు. ఈ వేడుకల సందర్భంగా ఎక్సైజ్ శాఖ తగిన నిఘా ఏర్పాటు చేసి, మద్యం అమ్మకాల పర్యవేక్షణతో పాటు అక్రమ కార్యకలాపాలను అడ్డుకుంటూ విజయవంతంగా నిర్వహించింది.



# నేను మారాను.. మీరూ మారండి

**మొదటి పేజీ తరువాయి**



చేపట్టకపోతే తప్పుడు సంకేతాలు వెళ్తాయని సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లు సమాచారం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉపాధ్యాయుల నియామకాలను చేపట్టేందుకు సాహసించలేదని, తమ ప్రభుత్వం పారదర్శకంగా ఉద్యోగాల భర్తీ ప్రక్రియను సాగించిందన్నారు.ఇకపై పార్టీ నాయకులకు ఎక్కువ సమయం కేటాయించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని, స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా కీలకమంటూ ప్రజా ప్రతినిధులకు సీఎం సూచించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ప్రతి విషయం గురించి తన వద్ద సమాచారం ఉందని, పార్టీ బలోపేతానికి కూడా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.
తెలంగాణలో మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టినట్లు, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని కూడా సీఎం అన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో ప్రస్తుతం సానుకూల వాతావరణం ఉందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రజలు గుర్తించి ప్రభుత్వ ఇబ్బందులను అర్థం చేసుకున్నారన్నారు. ప్రతి ఒక్కరు తమ పనితీరును మరింతగా మెరుగుపరుచుకుని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి మద్దతు కూడబెట్టుకోవాలని సీఎం తెలిపారు.



# మేడ్చల్,శామీర్ పేట్‌లకు మెట్రో పొడగించాలని నిర్ణయం

**మొదటి పేజీ తరువాయి**

నిర్ణయం తీసుకున్నారు.ప్యారడైజ్ మెట్రో స్టేషన్ నుండి తాడ్‌బన్డ్, బోయినపల్లి, సుచిత్ర సర్కిల్, కోంపల్లి, గుండ్లపోచంపల్లి, కండ్లకోయ, ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా మేడ్చల్‌కు దాదాపు 23 కిలోమీటర్ల కారిడార్ ఉంటుంది. అదే విధంగా జేబీఎస్ మెట్రో స్టేషన్ నుండి విక్రంపురి, కార్ఖానా, తిరుమలగిరి, లోతుకుంట, ఆల్వాల్, బొల్లారం, హకింపేట్, తూముకుంట, ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా శామీర్ పేట్ కు 22 కిలోమీటర్ల పొడవునా ఈ కారిడార్ విస్తరించి ఉంటుందని మెట్రో ఎండీ ముఖ్యమంత్రికి వివరించారు. గత మల్కాజ్ గిరి ఎంపీగా ఈ ప్రాంతం ట్రాఫిక్ సమస్యలపై, ఈ కారిడార్‌ల రూట్ మ్యాప్‌లపై తనకు మంచి అవగాహన ఉందని, అయినా రూట్ మ్యాప్ విషయంలో ప్రస్తుత మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్‌కు కూడా వివరించి ఆయన సూచనలు, సలహాలను కూడా తీసుకోవలసిందిగా మెట్రో ఎండీని ముఖ్యమంత్రి ఆదేశించారు.
డీపీఆర్ తయారీని 3 నెలల్లో పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని సీఎం సూచించినట్టు ఎండీ చెప్పారు. మెట్రో ఫేజ్ 2 'ఏ' భాగం లాగే 'బి' భాగాన్ని కూడా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ ప్రాజెక్టుగా రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్టు మెట్రో ఎండీ తెలిపారు. ఈ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, ఈ మేరకు వెంటనే డీపీఆర్ మరియు ఇతర అనుబంధ డాక్యుమెంట్ ల తయారీ చేపడుతున్నట్టు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వివరించారు.

# అల్లు అర్జున్ కేసులో మరో కీలక మలుపు..


**మొదటి పేజీ తరువాయి**



నలిగిపోయారు. ఈ ఇద్దరికీ పోలీసులు వెంటనే సీపీఆర్ చేశారు. రేవతి చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయింది. రేవతి కొడుకు శ్రీతేజ్ చావు బతుకుల మధ్య కిమ్స్ లో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై రెండు తెలుగు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. అల్లు అర్జున్ తీరుపై, థియేటర్ యాజమాన్యంపై, పోలీసుల వైఫల్యంపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడంపై మానవ హక్కుల సంఘం మండిపడింది. పోలీసులు ఈ ఘటనకు సంబంధించిన కేసులో నటుడు అల్లు అర్జున్ ను అరెస్ట్ చేయడంతో సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై ప్రజల్లో తీవ్ర చర్చ జరిగింది.అల్లు అర్జున్ అరెస్ట్ అయిన మరుసటి రోజే బెయిల్ పై విడుదలైనప్పటికీ టాలీవుడ్ ప్రముఖుల 'ఓదార్పు యాత్ర' కారణంగా అల్లు అర్జున్ పై, తెలుగు సినీ పరిశ్రమపై పెద్ద ఎత్తున విమర్శలొచ్చాయి. మృత్యువుతో పోరాడుతూ ఆ పిల్లాడు ఆసుపత్రిలో ఉంటే, ఆ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి, అండగా నిలవాల్సింది పోయి అల్లు అర్జున్ ను పరామర్శించడంపై అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు వివరణ ఇస్తూ అల్లు అర్జున్ ప్రెస్ మీట్ నిర్వహించడం, ఆ తదనంతర పరిణామాలు, టాలీవుడ్ ప్రముఖులు సీఎంతో భేటీ కావడం ఇవన్నీ మన కళ్ల ముందు జరిగిన పరిణామాలే. జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశాలతో సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన మరోమారు వార్తల్లో నిలిచింది.

# ఫార్ములా-ఈ రేస్‌లో ఒక్క పైసా అవినీతి జరుగలేదు

**మొదటి పేజీ తరువాయి**



నిర్ణయమన్నారు. ఇద్దరి నిర్ణయాలపై క్యాబినెట్‌లో చర్చ జరగలేదన్నారు. "నాపై కేసు పెడితే.. రేవంత్‌పై కూడా కేసు పెట్టాలి. రేవంత్ రెడ్డి.. ఒక ముఖ్యమంత్రినా?" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు కేటీఆర్.

**కేటీఆర్ పిలుపు..**
కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేయటానికి బీఆర్ఎస్ కార్యకర్తలు పని చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కొత్త సంవత్సరంలో బీఆర్ఎస్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్‌కు ఎదురయ్యే చిన్న, చిన్న అడ్డంకులను అధిగమించి లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం, దేశ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కేటీఆర్ అన్నారు.

**రైతు భరోసా ఎగ్గొట్టే ప్రయత్నం...**
బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ 27న భారీ బహిరంగ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏడాది మెదటి హాఫ్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు. తర్వాత గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి కమిటీలు పూర్తి చేస్తామన్నారు. పార్టీ అధ్యక్షుడి ఎన్నికకు.. వచ్చే అక్టోబర్ వరకు సమయముందని తెలిపారు. పార్టీ నేతలకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చూపిస్తామని స్పష్టం చేశారు. రైతుబరోసాతో రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తిరుగుబాటు రాబోతోందన్నారు. రైతుభరోసా కొందరికే ఇచ్చే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. రైతులకు సెల్ఫ్ డిక్లరేషన్ ఎందుకు అని ప్రశ్నించారు. బ్యాంకులను ముంచేటోళ్ళకే సెల్ఫ్ డిక్లరేషన్ లేదన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజిస్ట్రేషన్లు ఇవ్వాలని రేవంత్‌కు లేదని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వమే కోర్టులో కేసులు వేయిస్తోందన్నారు. ఉద్యోగస్తులు, పాన్ కార్డ్ ఉన్నవాళ్ళకు రైతుభరోసా ఎగ్గొట్టే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.
కాగా.. ఫార్ములా ఈరేస్ కేసుకు సంబంధించి కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసిన విషయం తెలిసిందే. ఆ తీర్పు వెలువడే వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు స్పష్టం చేసింది. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్.. హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. మంగళవారం (డిసెంబర్ 31) విచారణ జరిపిన హైకోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది. మరోవైపు ఈకేసు సంబంధించి హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి గురువారం ఈడీ ముందుకు విచారణకు హాజరుకానున్నారు. అలాగే జనవరి 3 ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ హాజరవుతారు. వీరిద్దరి విచారణ మీద ఈనెల 7 కేటీఆర్ ఈడీ విచారణకు హాజరుకావాలా వద్దే అనేదానిపై నిర్ణయానికి వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం



# రైతు భరోసాను సీఎం రేవంత్ రెడ్డి విజయవంతంగా ఎగ్గొట్టారు

**మొదటి పేజీ తరువాయి**

ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి నాలుకకు నరం లేదని.. అందుకే ఆయన ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో సగం మంది రైతులకు రుణమాఫీ కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగా రైతు భరోసా కోసం అప్లికేషన్లు అడుగుతున్నారంటూ ఎద్దేవా చేశారు. రైతులకు బేడీలు వేసి అవమానించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రైతుల్ని దరఖాస్తుల పేరుతో దోషుల్లా చూస్తుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు మళ్ళీ.. పైరవికారులు, కాంగ్రెస్ నాయకుల ఇళ్ల చుట్టూ తిరిగేలా చేస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు ఆవేదన వ్యక్తం చేశారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో.. టింగుటింగుమని రైతు బంధు వచ్చేదని గుర్తు చేశారు. ఇప్పుడైతే రూ. 10 వేలు.. అదే తాము అధికారంలోకి వస్తే రూ. 15 వేలు అన్న కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదన్నారు. వరంగల్ డిక్లరేషన్ అమలు చేయాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ లీకులు ఇచ్చి కొన్ని వార్తలు రాయిస్తుందని ఆరోపించారు.పంట పండించే భూములున్న వారికి మాత్రమే రైతు భరోసా ఇస్తామంటున్నారని.. మరి దీని వల్ల పండ్ల తోటలు, ఆయిల్ పామ్, చెరుకు రైతులు నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. కొండలు, గుట్టలున్న భూములకు రైతు భరోసా ఇవ్వమని అంటున్నారని పేర్కొన్నారు. కొండల్లో, గుట్టలో దళిత గిరిజనులు భూములు సాగు చేస్తారని గుర్తు చేశారు. దళితులు, గిరిజనులు అంటే కాంగ్రెస్ పార్టీకి పట్టదా అంటూ హరీష్ రావు ఈ సందర్భంగా కొంత అసహనం వ్యక్తం చేశారు.
అందరికి అన్నం పెట్టే రైతును అడుక్కుతినేలా చేయకండంటూ కాంగ్రెస్ పార్టీ నేతలకు సూచించారు. జనవరి 4 వ తేదీన కేబినెట్ మీటింగ్‌లో రైతు భరోసాపై చర్చిస్తారని తెలిసిందన్నారు. ఓ వేళ ఒకే పంట పండించే భూములున్న రైతులకి రైతు భరోసా ఇవ్వకుంటే.. తస్మాత్ జాగ్రత్త అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వార్నింగ్ ఇచ్చారు. ఆ క్రమంలోజరగబోయే పర్యవసాలకు మీరే బాధ్యత వహించాలంటూ హెచ్చరించారు. రూ. 2 లక్షలకుపైన రుణాలు ఉన్న రైతులకు ఎప్పుడు రుణమాఫీ చేస్తారో చెప్పాలంటూ సీఎంను డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి మాట నమ్మి రూ. 2 లక్షలపైన రుణం ఉన్నరైతులు అప్పు తెచ్చి కట్టి ఇంకా అప్పుల పాలయ్యాడన్నారు. రూ. 2 లక్షల లోపు ఉన్న సగం మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. 11 సార్లు కేసీఆర్ రైతుభందు ఇచ్చారని...రైతుల సమాచారం మొత్తం ఉన్న మళ్లీ కొత్తగా అప్లికేషన్లు ఎందుకు..? అని రేవంత్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.
తెలంగాణలో 54 లక్షల ఉపాధి హామీ కార్డులు ఉంటే ఒక కోటి 4 లక్షల మంది కూలిలు ఉన్నారని గుర్తు చేశారు. దీనిలో కూడా ఏరివేతలు మొదలు పెడుతుందంటూ కాంగ్రెస్ పార్టీపై మండి పడ్డారు. ఇది అన్యాయమన్నారు. మే నెలలో ఉపాధి హామీ పనులకు రూ. 850 కోట్లు కేంద్రం నుంచి వచ్చాయని.. ఈ నగదు కూలీలకు ఇవ్వకుండా దారి మళ్లించిందంటూ కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. మూడు నెలల్లో ఉపాధి హామీ నగదు చెల్లించక పోతే వడ్డీతో సహా తిరిగి కేంద్రానికి చెల్లించాల్సి ఉంటుందన్నారు.
ఏడు నెలలు అయినా ఉపాధి హామీ డబ్బులు ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలంటూ కేంద్రాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇక తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శమని.. కానీ ఈ ఏడాది తెలంగాణలో నేరాలు రేట్ పెరిగిందని గుర్తు చేశారు. 23 శాతం నేరాలు పెరిగి తెలంగాణ ఎల్లో జోన్‌లోకి వెళ్ళిపోయిందన్నారు. ఇలాగే పరిస్థితి కొనసాగితే.. ఇంకొన్ని రోజుల్లో రెడ్ జోన్‌లోకి వెళ్ళిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులుంటే రాష్ట్రానికి ఎటువంటి పెట్టుబడులు రావన్నారు.
డయల్ 100 పని తీరులో సైతం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో దారుణంగా పడిపోయిందన్నారు. క్రైమ్ డిటెక్షన్ కేసుల్లో కూడా తెలంగాణ రాష్ట్రం వెనుక పడిందని చెప్పారు. అది కూడా ఎంతగా అంటే.. బీహార్ కంటే తెలంగాణ వెనుకబడి పోయిందన్నారు. తెలంగాణ బతుకు మారుస్తానన్న రేవంత్ రెడ్డి టీఎస్‌ను TS ని TG, చిహ్నం, విగ్రహాలు, పోలీసుల లోగోలు మార్చుడు తప్ప మార్చింది ఏం లేదంటూ రేవంత్ రెడ్డి వ్యవహారశైలిపై నిప్పులు చెరిగారు. సీఎం.. హోంమంత్రిగా విధులు నిర్వహిస్తున్న రేవంత్.. పూర్తిగా విఫలమయ్యారు.

# విశ్వవేదికపై విజయ గీతికగా తెలంగాణ ప్రస్థానం ఉండాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి


**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా బుధవారం పోస్టు చేశారు. "నవ వసంతంలో విశ్వవేదికపై విజయ గీతికగా తెలంగాణ స్థానం, ప్రస్థానం ఉండాలి. ప్రతి ఒక్కరి జీవితంలో ఈ నూతన సంవత్సరం శుభ సంతోషాలను నింపాలని మనసారా కోరుకుంటున్నా. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు" అని రేవంత్ రెడ్డి తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో కొంత మంది మంత్రులు అవినీతికి పాల్పడుతున్నారు

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**



కాంగ్రెస్ ప్రభుత్వంలో కొంత మంది మంత్రులు అవినీతికి పాల్పడుతున్నారు
కాంట్రాక్టర్ల నుండి 8 నుండి 14 శాతం కమిషన్ లు తీసుకుంటున్నారు : ఆర్ కృష్ణయ్య
కాంగ్రెస్ ప్రభుత్వంలో కొంత మంది మంత్రులు అవినీతికి పాల్పడుతున్నారని... కాంట్రాక్టర్ల నుండి 8 నుండి 14 శాతం కమిషన్ లు తీసుకుంటున్నారని రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ఆరోపించారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ బిసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆర్ కృష్ణయ్య పాల్గొని , మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయిన ఇప్పటి వరకు ఫీజు బకాయిలు రూపాయి కూడా విడుదల చేయలేదని విమర్శించారు. ఫీజు బకాయిల విడుదలలో ప్రభుత్వం నిర్లక్ష్యం పనికిరాదన్నారు. ప్రజల్లో తిరుగుబాటు వస్తే , ప్రభుత్వానికే నష్టమని ఆర్ కృష్ణయ్య అన్నారు. ఆ పరిస్థితి రాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని , పెండింగ్ లో ఉన్న బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయిల కోసం ఈ నెల 3న రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్లు ముట్టడికి ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు.

# మేడ్చల్ సీఎంఆర్ కాలేజీలో ఉద్రిక్తత.. విద్యార్థినిల బాత్‌రూమ్‌లో కెమెరాలు..!


**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**



మేడ్చల్ సమీపంలోని సీఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో గర్ల్స్ హాస్టల్‌లో జరిగిన ఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. హాస్టల్ బాత్‌రూముల్లో కెమెరాలు అమర్చినట్లు విద్యార్థినిలు గుర్తించి, రహస్యంగా వీడియోలు తీస్తున్నారన్న ఆరోపణలతో ఆందోళనకు దిగారు. ఈ దారుణ ఘటనపై విద్యార్థినిలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.
వీడియోలు తీసిన వారు హాస్టల్‌లో పనిచేస్తున్న వంట సిబ్బంది కావచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో బాధ్యులను తక్షణమే పట్టుకుని కఠినంగా శిక్షించాలని విద్యార్థినిలు డిమాండ్ చేస్తున్నారు. తమ గోప్యతకు భంగం కలిగించిన ఈ దారుణ ఘటనపై కళాశాల యాజమాన్యం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని వారు నినాదాలు చేశారు.విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే కాలేజీకి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థినులతో మాట్లాడి, ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి నిందితులను కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థినుల ఆందోళనను తగ్గించేందుకు వారు ప్రయత్నిస్తున్నారు.అనుమానితులపై పోలీసులు కేసు నమోదు చేసి, కొందరిని అదుపులోకి తీసుకున్నారు. వారిని స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు. ప్రస్తుతం ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. హాస్టల్‌లో విద్యార్థినుల భద్రతకు సంబంధించి ఈ ఘటన అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. కళాశాల యాజమాన్యం భద్రతా వ్యవస్థను సమీక్షించి, ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థినిలు కోరుతున్నారు.

# మాదాపూర్ పేస్ హాస్పిటల్ లో దారుణం.. ఠాగూర్ సినిమా సీన్ రిపీట్

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**



మాదాపూర్ పేస్ హాస్పిటల్ లో దారుణం చోటు చేసుకుంది. మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన ఠాగూర్ సినిమా సీన్ రిపీట్ అయింది. ఠాగూర్ సినిమాను తలపించేలా వైద్యం చేశారు పేస్ హాస్పిటల్ సిబ్బంది. అసలు విషయం ఏమిటంటే రెండు రోజుల క్రితం లివర్ ప్రాబ్లంతో బాధపడుతున్న క్రమంలో పేస్ హాస్పిటల్ లో లింగంపల్లికి చెందిన ఎల్లమ్మ (60) అనే మహిళను కుటుంబ సభ్యులు చేర్చారు. హాస్పిటల్ చేర్చుకునే సమయంలో రెండు లక్షల 20 వేలు కట్టించుకున్నారు పేస్ హాస్పిటల్ సిబ్బంది. ఇక నిన్న ఉదయం ఎల్లమ్మ ఆరోగ్యం మెరుగుపడిందని పేస్ హాస్పిటల్ డాక్టర్లు ఆమె కుటుంబ సభ్యులకు తెలిపారు.
అంతేకాక జనవరి 1న డిశ్చార్జ్ చేస్తామని కూడా డాక్టర్లు వెల్లడించినట్టు తెలుస్తోంది. అయితే ఈరోజు ఉదయం డిశ్చార్జ్ చేయకుండా ఎల్లమ్మ పరిస్థితి విషమంగా ఉందని ఇంకా మూడు లక్షలు చెల్లించాలని పేస్ హాస్పిటల్ సిబ్బంది హుకుం జారీ చేశారు. ఇక ఆ మూడు లక్షలు హాస్పిటల్లో డిపాజిట్ చేయడానికి వెళ్లగా ఎల్లమ్మ చనిపోయిందని హాస్పిటల్ సిబ్బంది వెల్లడించారు. ఈ క్రమంలో డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల ఎల్లమ్మ చనిపోయిందని కుటుంబ సభ్యుల ఆందోళనకు దిగారు. అయితే హాస్పిటల్ సిబ్బంది మాత్రం మూడు లక్షలు కడితేనే బాడీని ఇస్తామని తేల్చారు. ఈ నేపథ్యంలో బంధువులు హాస్పిటల్ ముందు ధర్నాకి దిగారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక

# హ్యాట్సాఫ్ తెలంగాణ పోలీస్..
# జీరో క్రైం రేటుతో న్యూఇయర్ సెలబ్రేషన్స్




**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ పోలీసులు ఫిక్స్ అయ్యారు.. ఫిక్స్ చేశారు.. ఇంకేముందీ ఫర్ ఫెక్ట్ ప్లానింగ్ తో.. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ ను విజయవంతం చేశారు. ఫస్ట్ టైం.. జీరో క్రైం రేటుతో.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరిగే విధంగా.. కట్టుదిట్టమైన భద్రతతో సెక్సెస్ అయ్యారు పోలీసులు. ముఖ్యంగా హైదరాబాద్ సిటీలో అయితే న్యూ క్రైం.. జీరో యాక్సిడెంట్స్.. అవును.. హైదరాబాద్ సిటీలోని కోటికి పైగా ఉన్న జనం.. ఒకే రోజు.. ఒకేసారి వేడుకలు చేసుకుంటారు.. వేలాది ఈవెంట్స్ జరిగాయి. హోటల్స్, బార్లు, పబ్స్, ఫంక్షన్ హాల్స్.. ఇలా అన్ని ఈవెంట్స్ సమాచారం ముందుగా సేకరించిన తెలంగాణ పోలీసులు.. రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ విధించారు. పార్టీ ఏదైనా సరే.. రాత్రి 12 గంటల 30 నిమిషాలకు ముగించాలని గట్టిగా ఆర్డర్స్ వేశారు. దీంతో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అన్ని న్యూ ఇయర్ వేడుకలు 12 గంటల 30 నిమిషాలకు క్లోజ్ అయ్యాయి.. దీంతో పార్టీలకు హాజరైన వారు అర్ధరాత్రి ఒంటి గంటకే ఇళ్ల చేరారు.

ఇదే సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కఠినంగా అమలు చేశారు. వారం ముందు నుంచే కఠిన నిబంధనలు అని స్పష్టం చేయటంతో.. పార్టీల్లో మందు కొట్టిన వారు వాహనాలు నడపటానికి భయపడ్డారు. ఇదే సమయంలో అన్ని ఫ్లై ఓవర్లు మూసివేయటంతో యాక్సిడెంట్స్ అస్సలు లేవు. ఎక్కడెక్కడ మాస్ గేదరింగ్.. పబ్లిక్ న్యూసెన్స్ జరిగే అవకాశం ఉందో.. ఆయా ప్రాంతాల్లో ముందస్తుగానే పోలీసులు మోహరించారు. భద్రత పెంచారు. దీంతో ఆకతాయిలు ఎవరూ అల్లరి చేయటానికి వీల్లేకుండా సైలెంట్ అయ్యారు. హైదరాబాద్ సిటీ వ్యాప్తంగా పోలీసులు మోహరించటంతో.. ఆకతాయిల చేష్టలకు అవకాశం లేకుండా పోయింది. తాగి బండ్లపై వేగంగా వెళ్లే వారు స్లో అయ్యారు.. అడ్డదిడ్డంగా ర్యాష్ డ్రైవింగ్ చేసే కుర్రోళ్లు కంట్రోల్ అయ్యారు. దీంతో యాక్సిడెంట్స్ లేవు.. అరుపులు లేవు.. అంతా ప్రశాంతంగా జరిగింది.గతంలో ఎప్పుడూ లేని విధంగా.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జీరో క్రైం రేటుతో.. జీరో యాక్సిడెంట్స్ తో 2025 న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ జరగటం.. పోలీసుల పని తీరుకు హ్యాట్సాప్ అంటున్నారు జనం..

# ఎనిదేండ్ల క్రితమే ఎఫ్టీఎల్, బఫర్ జోన్ ఫిక్స్..

- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

శేరిలింగంపల్లి మండలంలోని ఖాజాగూడ నానక్రామ్ గూడ ప్రధానమార్గానికి ఇరువైపులా ఉన్న తౌతాని కుంట, భగీరథమ్మ చెరువుల ఆక్రమణలతో పరిసరప్రాంతాలను వరద నీరు ముంచెత్తుతోందని స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చాయని హైడ్రా కమిషనర్ ఏవీ.రంగనాథ్ తెలిపారు. తౌతాని కుంట, భగీరథమ్మ చెరువుల ఆక్రమణల తొలగింపు విషయంలో వస్తున్న విమర్శలకు రంగనాథ్ బుధవారం వాస్తవాలను వివరించారు. ఫిర్యాదుల పరిశీలనకు జీహెచ్ఎంసీ హెచ్ఎండీఏ రెవెన్యూ ఇరిగేషన్ శాఖలకు చెందిన అధికారులతో కలసి తానున స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడే ఉన్న వారిని విచారించినట్టు తెలిపారు. కూల్చివేతలకు సంబంధించిన అంశాన్ని కూడా తెలియజేశారు.

తౌటానికుంట, భగీరతమ్మ చెరువులకు ఎనిమిదేండ్ల క్రితమే ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను గుర్తించడానికి ప్రిలిమినరీ, ఫైనల్ నోటీఫికేషన్స్ ఇచ్చిన ఫిక్స్ చేశారని హైడ్రా కమిషనర్ ఏవీ.రంగనాథ్ తెలిపారు. దీంతోపాటు 28 డిసెంబర్ 2024న బుద్ధభవన్ లోని హైడ్రా ప్రధాన కార్యాలయంలో వాణిజ్యదుకాణాల ఓనర్లు, రియల్ ఎస్టేట్ డవలపర్స్, శిఖం పట్టదార్లతో సమావేశం ఏర్పాటు చేసి సమావేశంలో ఎఫ్టిఎల్/బఫర్ జోన్ సరిహద్దులను స్పష్టంగా పేర్కొంటూ తౌతాని కుంట, భగీరథమ్మచెరువులో జరిగిన ఆక్రమణల గురించి స్క్రీన్ పై గూగుల్ ఎర్త్ లో స్పష్టంగా హైడ్రా అధికారులు వివరించారని తెలిపారు.



అందుకు అందురూ అంగీకరించారని తెలిపారు. ఏస్ కార్పొ గ్రూపు ఈ మధ్యకాలంలో 7ఎకరాల భూమిని శిఖం పట్టదారు మేకల అంజయ్య, ఇతరల నుంచి తీసుకుని నిర్మాణాలు చేపట్టడంతోనే హైడ్రా కూల్చివేతలు చేపట్టిందని తెలిపారు. దీనిపై సదరు రియల్ ఎస్టేట్ కంపెనీ ఓనర్ సైతం హైడ్రా కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి హజరయ్యారని గుర్తుచేశారు. అయినా కూల్చివేతలపై హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారని తెలిపారు. భగీరథమ్మ చెరువులో మట్టిపోసిన సంధ్య కన్ స్ట్రక్షన్ ఓనర్ శ్రీధర్ రావుపై రాయదుర్గం పోలీసు స్టేషన్ లో క్రిమినల్ కేసు నమోదు చేశామని తెలిపారు. వైన్ షాపు తొలగించకుండా ఇతర షాపులను తొలగించారని వస్తున్న ఆరోపణల్లో వాస్తవంలేదన్నారు. వైన్ షాపుకు ప్రభుత్వం లైసెన్స్ జారీచేసిందని, ఈ షాపు వేరే ప్రాంతానికి మార్చాలని ఎక్సైజ్ శాఖను కోరినట్టు తెలిపారు. వైన్ షాపుకు అనుబంధంగా షాపులను సైతం తొలగించామని చెప్పారు. క్లుప్తంగా చెప్పాలంటే, శిఖం పట్టాదార్లు మేకల అంజయ్యతో పాటు ఇతరులు సరస్సు బఫర్ జోన్ లో దుకాణాలు నడుపుతున్నారని, సరస్సు నిర్మాణ శిధిలాలతో నింపడంతోపాటు రియల్ ఎస్టేట్ కంపెనీలతో అభివృద్ధి ఒప్పందం కూడా చేసుకున్నారని తెలిపారు. ఇలాంటి విధానాలనే నీటి వనరుల ఆక్రమణదారులందరూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు.

వారం రోజుల ముందుగానే సమావేశాలు నిర్వహించి, 34 రోజుల తర్వాత ఆక్రమణలను కూల్చివేస్తామని ముందుగానే హైడ్రా హెచ్చరించిందని, ఎఫ్టీఎల్/బఫర్ జోన్ లోని స్థలాలను ఖాళీ చేయమని కూడా హైడ్రా చెప్పిందని వివరించారు. హెచ్చరించిన తర్వాత కూడా ఎవరూ స్థలాలను/ ఆక్రమణలను ఖాళీ చేయలేదని, డిసెంబరు 30న వారికి ఖాళీ చేయడానికి 24 గంటల సమయం ఇస్తూ మళ్లీ రాతపూర్వక సెలవు నోటీసులు అందజేసినట్టు తెలిపారు. ఎవరూ ఖాళీ చూయకపోవడంతోనే 31 డిసెంబర్ 2024న ఎఫ్టిఎల్/బఫర్ జోన్లైన భగీరథమ్మ చెరువు, తౌతానికుంటలో ఆక్రమణలను హైడ్రా తొలగించిందని చెప్పారు. జీహెచ్ఎంసీ చట్టం సెక్షన్ 405ప్రకారం వాటర్ బాడీస్ లో నిర్మాణాలు వచ్చినట్లయితే నోటీసు జారీ చేయవలసిన అవసరం లేదని స్పష్టత ఇచ్చారు.



# న్యూఇయర్ వేళ విషాదం..

- సాగర్ ఎడమ కాలువలో ఇద్దరు వ్యక్తులు గల్లంతు

**మిర్యాలగూడ,తెలంగాణ ముచ్చట్లు:**

నూతన సంవత్సరం వేళ మిర్యాలగూడ లో విషాదం చోటు చేసుకుంది. సాగర్ ఎడమ కాలువ లో పడి ఇద్దరు వ్యక్తులు గల్లంతు అయ్యారు. ఘటన ప్రకారం మిర్యాలగూడ మండలం ఐలాపురం వద్ద సాగర్ ఎడమ కాలువలో ఇద్దరు వ్యక్తులు గల్లంతు అయ్యారు. స్థానికుల సమాచారం ప్రకారం పోలీసుల సంఘటనా స్థలానికి చేరుకొని, గల్లంతు అయిన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతు అయిన వారు యాదాద్రి పవర్ ప్లాంట్ కు చెందిన ఉద్యోగులు కార్తీక్ మిశ్రా, విజయ్ గోస్వామి అని, పవర్ ప్లాంట్ లో ఇంజినీర్లుగా పని చేస్తున్నారని పోలీసులు గుర్తించారు.



# ఓయూ డీన్ శ్రీరాములుకు గ్లోబల్ పవర్ లీడర్ అవార్డు

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్ మెంట్ విభాగానికి చెందిన డీన్ డీ శ్రీరాములుకు గ్లోబల్ పవర్ లీడర్ అవార్డు దక్కింది. వరల్డ్ కన్సల్టింగ్ రీసెర్చ్ కార్పొరేషన్ ఇంటర్నేషనల్, మకామ్ మెక్ డతొనాల్డ్ అకాడమీ సంయుక్తంగా సిడ్నీలో న్యూ సౌత్ వేల్స్ పార్లమెంట్ వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ అవార్డును అందుకున్నారు. అకాడమీ అభివృద్ధిలో ఆయన చేసిన కృషి, సేవలు, విజన్, డెడికేషన్ కు గాను ఈ గుర్తింపు దక్కింది. ఇదిలా ఉండగా సిడ్నీ నుంచి వచ్చిన ఆయన ఓయూ వైస్ చాన్స్ లర్ ను ఆయన బుధవారం కలిశారు.

కాగా వర్సిటీ బృందం శ్రీరాములుకు అవార్డు దక్కడంపై హర్షం వ్యక్తంచేసింది. వారు ఆయనకు అభినందనలు తెలిపారు. వర్సిటీకి దక్కిన గౌరవంగా వైస్ చాన్స్ లర్ మొలుగారం కుమార్ పేర్కొన్నారు. వర్సిటీకి ఇదొక గొప్ప మైలురాయిగా అభివర్ణించారు. బిజినెస్ మేనేజ్ మెంట్ విభాగానికి శ్రీరాములు చేసిన అసమాన సేవలకు ఈ అవార్డు దక్కిందని వీసీ కుమార్ పేర్కొన్నారు. ప్రపంచ వేదికపై ఉన్నత విద్యలో ఉస్మానియా యూనివర్సిటీ అత్యుత్తమ కేంద్రంగా ఉందనేందుకు ఈ అవార్డు నిదర్శనమని వివరించారు. కాగా వీసీ కుమార్ కు, రిజిస్ట్రార్ గడ్డం నరేశ్ రెడ్డి, వీసీ ఓఎస్డీ జితేందర్ కుమార్ నాయక్, బిజినెస్ మేనేజ్ మెంట్ విభాగాధిపతి వై జహంగీర్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్ స్మిత సాంబ్రాణికి శ్రీరాములు కృతజ్ఞతలు తెలిపారు.

# స్వర్ణగిరికి పోటెత్తిన భక్తులు

**భువనగిరి, తెలంగాణ ముచ్చట్లు:**

నూతన సంవత్సరం సందర్భంగా స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని వేల సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం సుప్రభాతం నుంచి రాత్రి వరకు భక్తులు క్యూలైన్ లో బారులు తీరారు. జనవరి ఒకటో తేదీ పురస్కరించుకొని ప్రత్యేకంగా అలంకరించారు. సుమారు 60 నుంచి 70 వేల మంది సాయంత్రం వరకు దర్శించుకున్నారని ఆలయ ధర్మకర్త మానేపల్లి మురలీకృష్ణ తెలిపారు. పలువురు రాష్ట్రస్థాయి ప్రముఖులు కూడా స్వామివారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.






# సుధా బ్యాంక్ కు అంతర్జాతీయ ఐఎస్వో గుర్తింపు


**సూర్యాపేట ,తెలంగాణ ముచ్చట్లు:**

ఉమ్మడి నల్గొండ జిల్లాలో గత 25ఏళ్లుగా సుధా బ్యాంక్ అత్యుత్తమ ప్రమాణాల పనితీరుకు అంతర్జాతీయ(హైమ్) ఐఎస్వో గుర్తింపు పత్రం అందచేస్తున్నట్లు హైమ్ అంతర్జాతీయ సర్టిఫికేషన్ సంస్థ ప్రాంతీయ డైరెక్టర్ ఆలపాటి శివయ్య తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుధా బ్యాంక్ లో మంగళవారం సుధా బ్యాంక్ ఛైర్మన్ మీలా మహాదేవ్ కు ఐఎస్వో పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ సుధా బ్యాంక్ రిజర్వ్ బ్యాంక్ నిబంధనలను పాటించడం వల్ల గుర్తింపు లభించిందన్నారు. సుధా బ్యాంక్ మేనేజింగ్ డైరక్టర్ పెద్దిరెడ్డి గణేశ్ మాట్లాడుతూ బ్యాంక్ సిల్వర్ జూబ్లీ వేడుకలో భాగంగా నూతన సంవత్సరంలో బ్యాంక్ కు ఐఎస్వో గుర్తింపు రావడం గర్వంగా ఉందన్నారు. సుధా బ్యాంక్ రెండున్నర దశాబ్దాలుగా క్రమశిక్షణతో పాటు ఖాతాదారులకు మెరుగైన సేవలను అందించడంలో బ్యాంక్ సిబ్బంది సహకారంతో అంతర్జాతీయ(హైమ్) ఐఎస్వో గుర్తింపు వచ్చిందన్నారు. అనంతరం సుధా బ్యాంక్ ఛైర్మన్ మీలా మహాదేవ్ నూతన సంవత్సర కాలమానిని విడుదల చేశారు. సుధా బ్యాంక్ వైస్ ఛైర్మన్ పొనుగోటి నిర్మల, డైరక్టర్లు బోనగిరి భాస్కర్, శంకర్లాల్, ఏపూరు శ్రవణ్ కుమార్, కక్కిరేణి చంద్రశేఖర్, భానోవత్ సుజాత, డాక్టర్ మీలా సందీప్, నాయకులు పెద్దిరెడ్డి రాజా, గండూరి శంకర్, బోనాల రవీందర్, గాలి శ్రీనివాసు నాయుడు పాల్గొన్నారు.

# డ్యూటీలకు డుమ్మా.. టీచర్లపై వేటు

**యాద్రాది, తెలంగాణ ముచ్చట్లు:**

దీర్ఘకాలంగా విధులకు హాజరుకాకుండా డుమ్మా కొడుతున్న టీచర్లపై వేటు పడింది. 2005, 2006 నుంచి విధులకు రాని 16 మంది టీచర్లను తొలగిస్తూ యాద్రాది భువనగిరి జిల్లా డీఈవో ఉత్తర్వులు జారీ చేశారు.యాద్రాది జిల్లాలో 18 మంది ఉపాధ్యాయులు విధులకు హాజరుకావడం లేదు. 2005 నుంచి ఇప్పటివరకు డుమ్మా కొడుతున్న వారుండగా.. గతంలో షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఇటీవల ఇద్దరు డ్యూటీలో చేరారు. మిగిలిన 16మంది స్పందించలేకపోవడంతో. గత మే నెలలో కూడా గెజిట్ నోటీసు విద్యాశాఖ జారీ చేసింది. అయినా టీచర్ల నుంచి స్పందన రాకపోవడంతో వారందరికీ సర్వీస్ నుంచి తొలగిస్తూ డీఈవో ఆదేశాలు జారీ చేశారు.





# వ్యవసాయ గణన.. ప్రణాళికకు ఆలంబన

**ఆసిఫాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

రైతులు, సాగుకు సంబంధించి సమగ్ర వివరాలు తెలుసుకునేలా కేంద్ర ప్రభుత్వం.. అయిదేళ్లకో సారి వ్యవసాయ గణన నిర్వహిస్తోంది. వచ్చిన వివరాల ప్రకారం భవిష్యత్తు పథకాల అమలు, నిధుల కేటాయింపు వంటి వాటికి ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. ఈ గణనను మూడు దశల్లో నిర్వహించేలా సూచించింది. గతేడాది మొదట్లో మొదటి విడత పూర్తి చేయగా.. ప్రస్తుతం రెండో విడత కొనసాగుతోంది. దీనిని జిల్లా ప్రణాళిక విభాగం అధికారుల పర్యవేక్షణలో వ్యవసాయ విస్తరణ అధికారుల, మండల ప్రణాళిక గణాంక అధికారులు నిర్వహిస్తున్నారు.

**త్వరలో మూడోది**

మూడో దశ గణనకు జిల్లాలో 38 రెవెన్యూ గ్రామాలను ఎంపిక చేశారు. దీనిలో మండల ప్రణాళిక, గణాంక అధికారులు ఎన్యూమరేటర్లుగా, డిప్యూటీ గణాంక అధికారులు పర్యవేక్షకులుగా వ్యవహరించనున్నారు. ఆయా గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలకు వినియోగించిన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు, పరికరాల కోసం చేసిన ఖర్చులు, పెట్టుబడి నిధులు ఎక్కడి నుంచి పొందారు, రుణాలు, అప్పుల రూపంలోనా.. ఇలా పూర్తి వివరాలను సేకరించనున్నారు.

**మొదటి దశలో సామాజిక వర్గాల వారీగా..**

గతేడాది మొదటి దశ గణన పూర్తి చేశారు. దీనిలో సామాజిక వర్గాల వారీగా కమతాలు, సాగు విస్తీర్ణం, సర్వే నంబర్లు, తదితర అంశాలపై గణన చేశారు. రెవెన్యూ గ్రామాల వారీగా చిన్నకారు, సన్నకారు, దిగువ, మధ్య తరగతి, పెద్ద రైతుల వివరాలు, వారి సామాజిక వర్గం, వారికి ఉన్న భూముల వివరాలు, వ్యక్తిగత, సంయుక్త సాగు, ఇన్స్టిట్యూషనల్ సాగు వివరాలను సేకరించారు. జిల్లాలో మొత్తం 1,16,490 రైతులకు గాను వీరి పేరున 4,03,693 ఎకరాల భూమి ఉన్నట్లు తేలింది. దీనిలో 79,825 మంది పురుషులు, వారి పేరున 2,89,892 ఎకరాలు, 36,661 మహిళ రైతుల పేరున 1,13,425 ఎకరాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ గణనతో ఎంత మంది రైతులకు ఎన్ని ఎకరాల భూమి ఉందన్నది తెలిసిపోయింది. తద్వారా రైతులకు కావాల్సిన పథకాల అమలు కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకునే వీలుంటుంది.

**కొనసాగుతున్న రెండో విడత**

జిల్లాలో ఇటీవల రెండో విడత గణనను ఏఈవోలు మొదలు పెట్టారు. జిల్లాలో మొత్తం 434 రెవెన్యూ గ్రామాల్లో.. ఒక్కో మండలంలో 20 శాతం గ్రామాలను గణన కోసం ఎంపిక చేశారు. మొత్తం 92 గ్రామాలను ఎంపిక చేసి వాటిలో 70 మంది ఏఈవోలు సర్వే చేస్తున్నారు. ఇది 202122 పంట కాలం ఆధారంగా చేసుకొని సర్వే చేస్తున్నారు. ఇందులో సాగుకు సంబంధించి నీటి లభ్యత వివరాలను గణిస్తారు. బోర్లు, బావులు, చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు, వర్షాధారం.. ఇలా ఎలాంటి నీటి వనరులు వినియోగించి పంటలు సాగు చేశారన్నది లెక్క తేలుతుంది. ఇది దేశవ్యాప్తంగా చేపడుతున్న దృష్ట్యా.. ఏ రాష్ట్రంలో, ఏ జిల్లాలో సాగునీటి పరిస్థితి ఎలా ఉంది, భవిష్యత్తులో సాగునీటి వనరుల కల్పన వంటివి చేపట్టేందుకు తెలిసిపోతుంది. ఇందులో ఏఈవోలు సర్వే చేస్తుంటే.. మండల ప్రణాళిక గణాంక అధికారులు పర్యవేక్షిస్తున్నారు.



# జంగుబాయి ఉత్సవాలకు వేళాయే!

**కెరమెరి, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రకృతి ఆరాధకులైన ఆదివాసీలు పుష్యమాసాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తుంటారు. ఏటా ఈ మాసంలో ఆరాధ్యదైవం, వర ప్రదాయినిగా జంగుబాయి ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. వేలాది మంది ఆదివాసీలు అమ్మవారిని దర్శించుకొని తమ మొక్కులు తీర్చుకుంటారు. కెరమెరి మండలంలోని రెండు రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదాస్పద ముకదమ్ గూడ గ్రామ పంచాయతీ పరిధిలోని కొండా కోనల్లో వేల ఏళ్ల కిందట సహజసిద్ధంగా గుహలో జంగుబాయి దేవత కొలువైంది. ఏటా పుష్య మాసంలో నెల రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తారు. ఎనిమిది గోత్రాలకు సంబంధించిన కటోడాల ఆధ్వర్యంలో ఆదివాసీ సంప్రదాయం ప్రకారం అత్యంత కఠిన నియమాలతో భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారు. ఈ నెల 2న అమ్మవారి గుహలో దీపోత్సవ కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. 13న మహాపూజ, 28న శుద్ధి కార్యక్రమంతో ముగుస్తాయి. నెల రోజులపాటు మన రాష్ట్రంతోపాటు మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున ఆదివాసీలు తరలివస్తారు. సమస్యల పరిష్కారానికి దర్బార్ కూడా నిర్వహిస్తారు.

**సహజసిద్ధమైన గుహలో..**

ఉత్సవాలకు వచ్చే భక్తులు ముందుగా టోప్లాకాసలో స్నానాలు ఆచరించి.. కొండపై కొలువైన జంగుబాయిని దర్శించుకుంటారు. ఆదివాసీల ఆచారం ప్రకారం పోచమ్మకు ప్రత్యేక పూజలు చేస్తుంటారు. నెల రోజుల పాటు ప్రత్యేక ఉపవాసాలు ఉంటారు. మొక్కులు తీర్చుకోవడానికి భక్తులు ఈ క్షేత్రానికి కాలినడకన, ఎడ్లబండ్లపై తరలివస్తుంటారు. వరాలిచ్చే వర ప్రదాయినిగా విరాజిల్లుతున్న ఈ క్షేత్రంలో భక్తిశ్రద్ధలతో ఏది కోరుకుంటే అది నెరవేరుతుందని భక్తుల నమ్మకం. ఆదివాసీలు పంటలు వేసే ముందు, మంచి పనులు చేసే ముందు జంగుబాయిని దర్శనం చేసుకుంటారు.

# వారానికి రూ.200 కిస్తీ డబ్బులు కట్టలేక దంపతులు ఆత్మహత్య..

- అనాథలైన ఇద్దరు చిన్నారులు

**జయశంకర్ ,తెలంగాణ ముచ్చట్లు:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. పేదరికం దంపతులను మింగేసింది. ఇద్దురు చిన్నారులను అనాథలను చేసింది. వారానికి రూ.200 కిస్తీ డబ్బులు కట్టలేక దంపతులు తనువు చాలించారు. అప్పచ్చిన వారి వేధింపులు, అనారోగ్య సమస్యలతో ఈ లోకం విడిచి వెళ్లిపోయారు. తమ 15 ఏళ్ల లోపు ఇద్దరు పిల్లలను అనాథలను చేసి తనువు చాలించారు. గుండెల్ని పిండేసే ఈ ఘటన భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది.

వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన బానోత్ దేవేందర్ (37), చందన (32) దంపతులు. వీరికి పాత పెంకుటిళ్లు తప్ప ఆస్తులేవీ లేవు. వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవారు. వీరికి ఇద్దరు కుమారులు రిషి (14), జశ్వంత్ (12) కాగా.. పిల్లలిద్దరూ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువును కొనసాగిస్తున్నారు. కూలీ చేయగా.. వచ్చే డబ్బులతోనే కడుపు నింపుకునేవారు. అయితే గ్రామంలోని కొంతమంది మహిళలను గ్రూపుగా ఏర్పడి.. ఓ ప్రైవేటు ఫైనాన్స్ వ్యాపార సంస్థ నుంచి రుణాలు తీసుకున్నారు. ఆ గ్రూపులో సభ్యురాలిగా చేరిన చందన కొంత లోన్ తీసుకుంది. సంఘం సభ్యులంతా కలిసి రూ.2.50 లక్షల వరకు అప్పు తీసుకోగా.. దీనికి ప్రతి వారం రూ. 200 కిస్తీ కట్టాల్సి ఉంటుంది.

కొన్నాళ్ల పాటు చందన సక్రమంగానే కిస్తీ డబ్బులు చెల్లించింది. అయితే ఇంతలో భర్త అనారోగ్యం పాలయ్యాడు. దేవేందర్ పనికి వెళ్లే పరిస్థితి లేకపోవటంతో.. కుటుంబ పోషణ భారం మొత్తం చందనపై పడింది. తాను కూలీ చేయగా.. వచ్చే డబ్బులతో కుటుంబ పోషణే భారమైంది. దీంతో వారానికి కట్టే రూ. 200 కిస్తీ చెల్లింపులు ఆగిపోయాయి. దీనిపై ఫైనాన్స్ యజమాని ఒత్తిడి చేశాడు. సక్రమంగా డబ్బులు కట్టాలని వేధింపులకు గురి చేశారు. దీంతో భార్యాభర్తలు తీవ్ర మనోవేదనకు గురయ్యారు.ఇక బతికుండి లాభం లేదనుకున్న చందన.. డిసెంబరు 6న గడ్డి మందు తాగింది. గమనించిన ఇరుగు పొరుగు వారు ఆమెను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితిపై ఆందోళనతో దేవేందర్ అదే నెల 20న ఇంట్లో ఉరి వేసుకుని సూసైడ్ చేసుకున్నాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చందన మంగళవారం మృతిచెందింది. దీంతో వారి ఇద్దరు పిల్లలు అనాథలుగా మారారు. ఈ ఘటన గ్రామంలో విషాదాన్ని నింపగా.. చిన్నారులను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక
గురువారం 02 –01–2025




## ఎంపీజే క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపిజే ) 2025 క్యాలెండర్ ని ఖమ్మంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా అధ్యక్షులు షేక్. ఖాసిం, కోశాధికారి ఎం.డి. హకీమ్, కార్పొరేటర్ కమర్తపు మురళి, మాజీ సుడా డైరెక్టర్ ఎండి ఖాదర్ బాబా ,ఎంపీజే సభ్యులు బియాభాని, మజీద్ ,గని, జానీ మియా, అహ్మద్ ,హుస్సేన్ మియా, అర్షిన్ ,పాష ,రఫీ ,గౌస్ తదితరులు పాల్గొన్నారు.



## సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

- వనపర్తి కంటెస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే దయానంద్ ముదిరాజ్

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
వనపర్తి పట్టణం లోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో బుధవారం వనపర్తి నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ సందర్శించారు. ముందుగా విద్యార్థులకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ వసతి గృహాలలో సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో మెస్ ఛార్జీలు పెంచిన ప్రభుత్వం కానీ ఇప్పటి కి అమలు కాని కొత్త మెను.ఇది ప్రభుత్వ మెను లో ఇడ్లి, చపాతీ, పూరీ తో ఇతర వంటలను మెనూ లో చేర్చారు. కానీ దానికి అనుకులా శిక్షకులైన వంట పనివారు లేరు.ఇదీ అమలు కావాలంటే వర్కర్స్ సంఖ్యా పెంచాలి. సరైన వంట పాత్రలను ఏర్పాటు చేయాలి. డిస్టిక్ ప్రైజ్ కమిటీ ప్రకారం మెను ఏర్పాటు చేస్తున్నారు.గురుకులాలకు ఇచ్చిన్నట్లు టెండర్ విధానం ఏర్పాటు చేస్తే బాగుంటుంది అంటున్న సంబంధిత అధికారులు.సంక్షేమ హాస్టల్లో పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి.పోస్ట్ మెట్రిక్, ఫ్రీ మెట్రిక్ ఉద్యోగుల జీతాలను పెంచి సకాలం లో జీతాలు చెల్లించాలి. అకాడమీ గడుస్తున్న ఇంత వరకు విద్యార్థులకు అందని సదుపాయాలు. 28 రకాలకు వస్తువులకు టెండర్లు వేసిన ఇంతవరకు అమలు కాని పరిస్థితి.చలి కాలం లో బెడ్ షీట్స్, రగ్గులు, క్యాప్స్, స్టడి ఛైర్స్ వంటివి అందక ఇబ్బందులు.. జిల్లా అధికారి మల్లికార్జున్ తో చరవాని ద్వారా వివరణ కోరిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్.సకాలంలో అందిస్తామంటున్న అధికారులు తెలిపారు.పేద విద్యార్థుల కోసం ముఖ్యమంత్రి కాస్మోటిక్ చార్జెస్ పెంచడం అభినందనీయం. కాని క్షేత్రస్థాయిలో ప్రభుత్వం,అధికారులు విద్యార్థులకు అందే దిశగా ముందుకు సాగాలని కోరారు.త్వరలో వనపర్తి నియోజకవర్గంలో వసతి గృహాల్లో రాత్రి బస చేస్తామని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని గమ్యం దిశగా క్రమ శిక్షణ తో ముందుకు సాగాలనీ కోరారు.

## కొత్త సంవత్సరం ప్రజల జీవితంలో వెలుగులు రావాలి

- పలుస శంకర్ గౌడ్ సాహితి కళావేదిక జిల్లా అధ్యక్షులు



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
నూతన సంవత్సరంలో ప్రజలందరి జీవితంలో కొత్త వెలుగులు రావాలని, మంచి జరగాలని సుఖశాంతులతో జీవించాలని సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్గౌడ్ కోరారు. కాల ప్రవాహంలో ఎదురొచ్చే మంచి చెడులను, కష్ట సుఖాలను సమానంగా స్వీకరించే స్థితప్రజ్ఞతను అలవర్చుకుంటూ ఆశావహ దృక్పథంతో తమ జీవితాలను చక్కదిద్దుకోవాలని కోరారు. ఆశతో జీవించడమే జీవిత పరమాత్మముఅని ప్రజలందరు మంచి జరగాలని అందరు బాగుండాలి అందులో మనము ఉండాలనీ కోరుకుందాం ఉపాధ్యాయులకు ,విద్యార్థులకు, ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

- సాయంత్రం ఆరుగంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు క్యాంప్ కార్యాలయంలో అందరికీ అందుబాటులో...



**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**
తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా సాయంత్రం ఆరుగంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజలకు, పుర ప్రముఖులకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

## నవీన్ రాజ్ జన్మదిన వేడుకలు



**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు:**
కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు గోపాల నవీన్ రాజ్ జన్మదినం సందర్భంగా 37వ డివిజన్ కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్,మాజీ AMC డైరెక్టర్ సంగరాబోయిన చందర్ ఆధ్వర్యంలో బేతేస్తా లైఫ్ సెంటర్ (అనాధ ఆశ్రమం)లో కేక్ కటింగ్, పండ్ల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక కాంగ్రెస్ నాయకులు అల్లం కేశవులు,మేకల కుమార్,గన్నారపు రవీందర్,రాజేష్,చుక్క రాజు,రాజమల్లు,రాజు,ప్రతాప్,నరేష్, మేకల కృష్ణలతో పాటు ఆశ్రమం సిబ్బంది,పిల్లలు పాల్గొన్నారు.అనంతరం గోపాల నవీన్ రాజ్ ను కలిసి శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది.





## నూతన సంవత్సరం లో పేదల ఆకాంక్షలను నేరవేర్చాలి

- పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి దయాకర్ కు సన్మానం చేసిన మల్లి బాబు యాదవ్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
నూతన సంవత్సరంలో పేద ప్రజలు పెట్టుకున్న ఆకాంక్షలను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డిని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ నేతృత్వంలో ప్రతినిది బృందం విజ్ఞప్తి చేసింది. నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రజల మౌలిక సమస్యలను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నామని తెలిపారు. కొత్త సంవత్సరంలో అన్ని వర్గాల ప్రజల ఆశలను నెరవేర్చడానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో నిరంతరం బడుగు బలహీన వర్గాల సమస్యల పట్ల స్పందిస్తూ ముందుకు వెళ్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి నూతన సంవత్సరం మరింత బలాన్ని ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయం ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ పత్తే అహ్మద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, శీలం పుల్లయ్య, రవి, బండి ఉపేందర్ అంబటిపూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులు నూతన వరవడిని కొనసాగించాలి

- టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి
- ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు
- కేక్ కట్ చేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
కొత్త సంవత్సరంలో జర్నలిస్టులు నూతన వరవడిని కొనసాగించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. నూతన సంవత్సరం 2025 ను పురస్కరించుకొని ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు కేక్ కట్ చేసి జర్నలిస్టులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి పాల్గొని మాట్లాడారు. జర్నలిజంలో నూతన వరవడిని సృష్టిస్తూ ప్రజల మన్ననలను పొందాలని అన్నారు. ఈ కొత్త సంవత్సరంలో జర్నలిస్టులు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం వాయిస్ ఆఫ్ వర్డ్స్ స్టాఫ్ రిపోర్టర్ అర్వపల్లి నగేష్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీపాషా, శ్రీధర్ శర్మ, నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ సెక్రెటరీ కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, వంగూరి ఈశ్వరి, అంతోటి శ్రీనివాస్, షేక్ మదర్ సాహెబ్, మెట్రో శీలం వెంకటేశ్వరరెడ్డి, పొన్నెబోయిన పానకాలరావు, వుల్లోజి రమేష్, పులి శ్రీను, గోవింద్, ఆశయం రోసిరెడ్డి, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, మందుల వెంకటేశ్వర్లు, ఉపేందర్, సికే న్యూస్ ఉపేందర్, యాదగిరి, పి వెంకటేశ్వర్లు, స్టార్ శ్రీను, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి పువ్వాడ..

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**
బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మం విచ్చేసి వారి నివాసం నందు కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం అందరు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు .ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది కాలంలో వారు చేసింది ఏమి లేదని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మభ్య పెట్టారని రైతులను,మహిళలను మోసం చేసారని హామీ ఇచ్చిన పథకాలు అమలు చేయడంలో విఫలం అయ్యిందని అన్నారు. జమిలి ఎన్నికలు ఎప్పుడు వస్తాయా ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎప్పుడు బుద్ధి చెప్తామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని అని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మదనలాల్,చంద్రావతి,నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,మాజీ డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, సీనియర్ నాయకులు ఆర్ జె సి కృష్ణ,టేకులపల్లి సొసైటీ ఛైర్మన్ బీరెడ్డి నాగచంద్ర రెడ్డి,మాజీ సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్,మండల అధ్యక్షులు వీరునాయక్, కార్పొరేటర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

- పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**
భవిష్యత్తులో ఎదురైయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ కొత్త ఉత్సాహంతో ముందుకు సాగాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆకాంక్షించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కలసిన పోలీసు, ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ యంత్రాంగం చేసిన సమిష్టి కృషి ఫలితమే నేటి సంతోషకరమైన వాతావరణం అని అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం జిల్లా పోలీసు యంత్రాంగం ఇదే స్పూర్తితో ముందుకు సాగలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్ , అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి,అడిషనల్ డీసీపీ విజయబాబు, ట్రైనీ ఐపిఎస్ రుత్వక్, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రహెమాన్, రఘు, శ్రీనివాసులు, రవి, సాంబరాజు, రవీందర్ రెడ్డి , నర్సయ్య, సుశీల్ సింగ్, అర్ఐలు, సిఐలు, ఎస్సైలు, పోలీస్ కమిషనర్ కార్యాలయ మినిస్ట్రీయల్ స్టాఫ్ పాల్గొన్నారు.



## సమాజం లో ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

- మాజీ ఎంపీ నామ
- నామ సేవా సమితి క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎంపీ నామ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
నామ సేవా సమితి ఆధ్వర్యంలో ముద్రించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ను బీఆర్ఎస్ మాజీ లోక్సభపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం నాడు హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నందు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం లో ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని కోరారు. నామ సేవా సమితి ఆద్వర్యం లో జరిగే సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు సామాజిక సేవలో ముందు ఉండి, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలని సభ్యులకు సూచించారు. సమితి సభ్యుల నిబద్ధతతో సమాజానికి మరింత సేవ అందించగలమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ప్రజా సేవకు అంకితభావంతో పని చేస్తూ, నూతన సంవత్సరంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఈ కార్యక్రమం ద్వారా ప్రతిపాదించారు.కార్యక్రమంలో నామ సేవా సమితి అధ్యక్షుడు పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణప్రసాద్, పగడాల రవి, దేవభక్తుని నవీన్, మంకెన అజయ్, నిఖిల్ పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

- శ్రీ భవాని రియల్ ఎస్టేట్ అధినేత యర్రా రమేష్.



**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**
నూతన సంవత్సరంలో ప్రజలందరూ కూడా సంతోషంగా ఉండాలని శ్రీ భవాని రియల్ ఎస్టేట్ అధినేత యర్రా రమేష్ అన్నారు. ఈరోజు ఖమ్మం 3 టౌన్ లో స్థానిక 30 వ డివిజన్లో ఉదయం నుండి యర్రా రమేష్ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతీ కుటుంబానికి నూతన సంవత్సర క్యాలెండర్ మరియు ప్రజల నోరు తీపి చేయడం కోసం సంవత్సరం కాలమంతా తీపి కబుర్లతో సంతోషంగా ఉండాలని కోరుతూ ఒక స్వీట్ బాక్స్ ను కూడా ప్రతి కుటుంబానికి ఇవ్వడం జరిగింది. సుమారు డివిజన్లో ఉన్న ప్రతి కుటుంబానికి కూడా అందించడం జరిగింది. ఈ సందర్భంగా భవాని రియల్ ఎస్టేట్ అధినేత యర్రా రమేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా జనవరి మొదటి తారీఖున ఉదయం 8 గంటల నుండి యర్రా రమేష్ అనుచరు బృంద యువకులతో ప్రతి ఇంటికి వెళ్లి వారికి శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్ బాక్స్ అందించడం జరుగుతుంది. అలాగే ఈ సంవత్సరం కూడా ఇవ్వడం జరిగింది. ప్రజలందరూ కూడా చాలా ఉత్సాహంగా గడపగడపలో ఎర్ర రమేష్ అన్న వస్తాడని క్యాలెండర్ స్వీట్ బాక్స్ ఇస్తాడని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతాడని ఎదురు చూస్తూ ప్రతి ఒక్కరు కూడా చాలా సంతోషంగా ఆప్యాయంగా పలకరిస్తూ వారి దీవెనలు కూడా ఇస్తూ ఉంటే నాకు చాలా సంతోషంగా ఉంది. వారి సంతోషం వారి కళ్ళల్లో వారి ముఖంలో కనపడుతుంటే నాకు కూడా చాలా ఆనందంగా ఉంది అందుకే ఈ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా ప్రజలతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ముందుకు సాగుతున్నాను ఇదేవిధంగా మునుముందు కూడా ఇలాగే ఉండాలని ఇలాగే కొనసాగాలని ప్రజలకు సహాయ సహకారాలు అందించగలిగే శక్తిని ఆ భగవంతుడు నాకు ఇవ్వాలని ఇంకా మునుముందు ప్రజలకు ఇంకా సహాయ కార్యక్రమాలు చేయడానికి నాకు శక్తిని ఇవ్వాలని కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ హిమామ్, ఎర్ర రంజిత్, రంగు హనుమంతచారి, ఎర్ర నగేష్, కుడాలి శ్రీను, చింతల ఉపేందర్, చిత్తలూరి రాజయ్య, మద్ది శ్రీను, పుట్ట బంతి లక్ష్మీనారాయణ, అరవపల్లి వేణు, తంగేళ్లపల్లి బలరాం, హరికృష్ణ, నూనె నందు, సాగర్, నరసింహ, పిట్టల లక్ష్మీనారాయణ, వేల్పుల మధు, పెద్దోజు నరసింహ చారి, శ్రీను, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

## న్యూ ఇయర్ వేడుకల్లో ఘర్షణ ....

# కర్రలతో దాడులు చేసుకున్న విద్యార్థులు

- పోస్ట్ మెట్రిక్ వసతి గృహంలో ఘర్షణ
- ఒకరిపై ఒకరు కర్రలతో విచక్షణ రహిత దాడులు
- న్యూ ఇయర్ వేడుకల్లో గలాట
- సిబ్బంది నిర్లక్ష్యమే ఈ ఘర్షణకు కారణమా..?





**అదిలాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

అది ప్రభుత్వ మెట్రిక్ వసతిగృహం.. ఇక్కడ విద్యను అభ్యసించే విద్యార్థులందరూ ఓ సామాజిక వర్గానికి చెందినవారు... అలాంటి పోస్ట్ మెట్రిక్ వసతిగృహంలో న్యూ ఇయర్ సెలబ్రేషన్లో ఘర్షణ తలెక్కింది. ఒకరిపై ఒకరు విచక్షణ రహితంగా కర్రలతో దాడులు చేసుకున్నారు. ఈ దాడుల్లో పలువురికి తీవ్ర గాయాలైనట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే.. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల మండల కేంద్రానికి సమీపంలోని ఇచ్చోడ తాండా వద్ద ప్రభుత్వ పోస్టుమెట్రిక్ వసతి గృహం ఘర్షణకు మంగళవారం రాత్రి కేంద్ర బిందువుగా మారింది. పోస్ట్ మెట్రిక్ వసతిగృహం దగ్గరలో కొందరు వ్యక్తులు మద్యం సేవిస్తూ ఉండటాన్ని గమనించిన విద్యార్థులు వారితో వాదనకు దిగారు. ఇక్కడ ఎందుకు మద్యం సేవిస్తున్నారని ప్రశ్నించడంతో బయట వ్యక్తులకు, విద్యార్థులకు మధ్య ఘర్షణ తలెత్తినట్లు తెలుస్తోంది..? దీంతో వసతిగృహం ఆవరణలో ఒకరిపై ఒకరు కర్రలతో దాడి చేసుకోవడంతో వసాతి గృహం ఆవరణ రణరంగంగా మారింది. వసతి గృహం ఈలలు, కేకలు, అరుపులతో దద్దరిల్లింది.

**వసతిగృహ సిబ్బంది నిర్లక్ష్యం..?**

రాత్రి సమయాల్లో వసతి గృహాలకు సంబంధించిన ప్రధాన గేట్లు లాక్ చేయాలని నిబంధనలు ఉన్నాయి. అదేవిధంగా బయట వ్యక్తులకు ఎలాంటి ప్రవేశం ఉండదు. అత్యవసరం ఉంటే ప్రిన్సిపాల్, సిబ్బంది అనుమతి తీసుకుని వసతి గృహం లోకి వెళ్ళాలి. ఇన్ని నిబంధనలు ఉన్నా కూడా రాత్రి సమయంలో వసతి గృహం ఆవరణలో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నది బయటి వ్యక్తులా..? లేదా బయట వ్యక్తులకు, విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగిందా..? అనే ప్రశ్నలు ఉప్పన్నమవుతున్నాయి. ఈ దాడుల్లో కొందరికి తీవ్ర గాయాలయ్యాయి అయినట్టు తెలుస్తుంది. దీంతో వసతి గృహంలో ఉండే విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రాణ నష్టం జరిగితే బాధ్యులు ఎవరని ప్రశ్నిస్తున్నారు. ఇట్టి ఘర్షణపై జిల్లా స్థాయి ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ చేపడితే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని విద్యార్థుల తల్లి దండ్రులు కోరుతున్నారు. ఈ ఘర్షణకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

**మా విద్యార్థులు కారు.. బయటి వ్యక్తులు: ప్రిన్సిపల్ అనీల్**

ఇట్టి విషయంపై పోస్ట్ మెట్రిక్ వసతి గృహం ప్రిన్సిపాల్ అనీల్ ను వివరణ కోరగా.. దాడి చేసుకున్న వారు తమ వసతి గృహానికి చెందిన విద్యార్థులు కారువాని, వారు బయట వ్యక్తులు అని తెలిపారు. న్యూ ఇయర్ వేడుకల సెలబ్రేషన్ కోసం బయటి వ్యక్తులు వసతి గృహంలోకి ఎలా వచ్చారని ప్రశ్నించగా సమాధానం దాటివేశారు.

**పిలిస్తే రావడం లేదు : ఎస్సై తిరుపతి**

ఈ ఘర్షణ తిరుపతిని సంప్రదించగా.. ఘర్షణ జరిగిన విషయం వాస్తవమేనని తెలిపారు. ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న వారిని విచారణ కోసం స్టేషన్ కు రావాలని సమాచారం ఇస్తే రావడంలేదని ఎస్సై తెలిపారు. మద్యం మత్తులోనే ఇరువురి మధ్య ఘర్షణ జరిగినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# ఫైనాన్స్ వేధింపులతో యువకుడు మృతి



**కమలాపూర్,తెలంగాణ ముచ్చట్లు:**

ఫైనాన్స్ వేధింపులతో యువకుడు మృతి చెందిన ఘటన హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని వంగపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఆకునూరి రాకేశ్(24) ఆర్మాన్ ఫైనాన్స్ కంపెనీలో రూ.75 వేల అప్పు తీసుకున్నాడు. ఇందుకు నెలకు రూ. 4,350 చొప్పున 24నెలలు చెల్లించాల్సి ఉంటుంది. నాలుగు నెలలుగా కిస్తీ చెల్లించలేదు.ఫైనాన్స్ సిబ్బంది డబ్బుల కోసం ఇంటికి వచ్చి ఇబ్బందులకు గురిచేశారు.దీంతో మానసిక ఒత్తిడికి గురైన రాకేష్కు మంగళవారం గుండెపోటు రావడంతో చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్కు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఫైనాన్స్ వేధింపులు తట్టుకోలేకనే తన భర్త మృతి చెందినట్లు మృతుడి భార్య వైష్ణవి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. రాకేష్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.




# ఆత్మగౌరవం కోసం తిరుగుబాటు

- భీమా కోరేగామ సంగ్రామం!.
- అంటరాని వారి ఆత్మగౌరవ పోరాటం!
- డిబిఎఫ్ నాయకులు చుంచు రాజేందర్, నరేష్!

**హసన్పర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

మహారాష్ట్ర పూణే పట్టణం లోని భీమా నదిపై 1818 లో ఫిష్వా బ్రహ్మణ సామ్రాజ్య సైనికులు 28000 మందిని, కేవలం 500 మంది మహార్ రెజమెంటల్ సైన్యం 12 గంటల కాల వ్యవధిలో మట్టి కరిపించి బొంద పెట్టి బ్రాహ్మణ సామ్రాజ్యాన్ని బద్దలుకొట్టిన యుద్ధ గాధ మన భీమా కోరేగాం దళిత మృత వీరుల చరిత్ర,అంటరాని వారి ఆత్మగౌరవం బానిసత్వంపై తిరుగుబాటని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, జిల్లా కార్యదర్శి సిహెచ్ నరేష్ కొనియాడారు. బుధవారం నాడు దేవన్నపేట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భీమా కోరేగాం దళిత మృత వీరులకు నివాళులు అర్పించి,మహార్ సైనికుల చరిత్రను కొనియాడారు. ఈ సందర్భంగా రాజేందర్, నరేష్ మాట్లాడుతూ భీమా నది ఒడ్డున కోరేగాం లో జరిగిన యుద్ధ తంత్రాన్ని తెలుసుకున్న భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతి సంవత్సరం జనవరి 1 న భీమా కోరేగాం మహార్ మృత వీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించి,వారి త్యాహగాలను దేశ ప్రజలకు వివరించి వెలుగులోకి తెచ్చాడని అన్నారు.నేటికి భీమా కోరేగాం చరిత్ర 2007 సంవత్సరాలు కావస్తున్న వారి చరిత్ర రోజు రోజుకు యుద్ధ గాధలుగా చేప్పుకోవడం దేశంలో అంబేద్కర్ వారుసులకే సాద్యమని అన్నారు. మనిషిని మనిషిగా చూడ నిరాకరించిన ఈ (బ్రహ్మణ) మానవ సమాజంలో కులాలపై,అంటరానితనం, అవమానాలు, దాడులు,దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు జరుగుతున్న సందర్భంలో ఆత్మగౌరవం కోసం తిరుగుబాటును కొనసాగించి హక్కులను సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాధి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సందెల రవిందర్,డిబిఎఫ్ నాయకులు చుంచు ప్రశాంత్, కుమారస్వామి, రంజీత్,రాజు,పౌలు ,స్వామితదితరులు పాల్గొన్నారు.



## భక్తుల సందడితో

# వెంకటేశ్వర స్వామి దేవాలయం

**స్వామివారి 5,10,316 హుండి ఆదాయం....**

**ఖమ్మం,తెలంగాణ ముచ్చట్లు**

భక్తుల సందడితో జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం. మధిర నియోజకవర్గ ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామంలో తెలంగాణ రెండవ తిరుపతిగా పేరుగాంచిన వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం నూతన ఆంగ్ల సంవత్సరాది పురస్కరించుకొని రెండు రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి జగన్ మోహన్ రావు మాట్లాడుతూ....ఉదయం 05 30 గంటల నుండి భక్తులకు స్వామి వారినీ భక్తులు సుమారు 60,000 మందిమంది దర్శించుకున్నారు. భక్తులకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలను దేవస్థానం ఏర్పాటు చేశామని, స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఉచిత దర్శనం తో పాటు విశేష దర్శనం శీఘ్రదర్శనం కూడా కల్పించినాము. భక్తులకు జమలాపురం గ్రామమునకు చెందిన తుళ్లూరు కోటేశ్వరరావు దంపతులు ఉచిత ప్రసాదము అందించారు.

**స్వామివారి 5,10,316 హుండి ఆదాయం....**

అర్చనలు, అభిషేకములు, వాహన పూజలు, కళ్యాణకట్ట తలనీలాలు సమర్పణ,లడ్డు ప్రసాద విక్రయాల, స్వామివారి అన్ని రకాల ఆర్జిత సేవల ద్వారా రూపాయలు 5,10,316/ ఆదాయం వచ్చిందని దేవస్థానం కార్యనిర్వహణాధికారి జగన్ మోహన్ రావు తెలిపారు.

**దర్శించుకున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా**

ఆలయ ధర్మకర్త శ్రీ ఉప్పల శ్రీరామచంద్రమూర్తి పర్యవేక్షణ చేసినారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి భక్త బృందము, జమలాపురం గ్రామం చెందిన భక్త బృందం పాల్గొని స్వచ్ఛందముగా శ్రీవారి సేవ ద్వారా భక్తులకు అసౌకర్యాలు కలగకుండా చూశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సేవ కమిటీల భక్తులు పాల్గొన్నారు.





## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

# తెలియజేసిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**సూర్యాపేట, తెలంగాణ ముచ్చట్లు**

సూర్యాపేట జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ తెలియజేశారు. నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ప్రజల భద్రత కొరకు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు ముందస్తుగా జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లా ప్రజలు ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకునేలా కట్టుదిట్టమైన భద్రత పరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతిష్టమైన పోలీసు భద్రతను ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిసెంబర్ 31 రాత్రి బందోబస్తు నిర్వహించడం జరిగిందని, ప్రజలను యువతను ముందస్తుగా అప్రమత్తం చేసి ప్రమాద రహిత వేడుకలను కోవాలని పెద్దలు తల్లిదండ్రులు అందరితో కలిసి సంతోషంగా ఇండ్లలో ఉత్సవాలు నిర్వహించుకోవాలని అవగాహన కల్పిస్తూ చర్యలు తీసుకున్నారు. DJ లు, బాణాసంచా, త్రిబుల్ రైడింగ్, బైక్ రేసింగ్ లు, బహిరంగ మధ్యపానం, రోడ్లపై కేక్ కటింగ్ లు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వల్లనే జిల్లాలో ఎలాంటి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని, జిల్లా వ్యాప్తంగా పోలీసులు అర్ధరాత్రి దాటే వరకు విస్తృతంగా ఎన్ఫోర్స్మెంట్ నిర్వహించారని తెలిపారు. పోలీసు వారు సూచనలను,ప్రభుత్వ నిబంధనను ఉల్లంఘించి వాహనాలు నడుపుతున్న వారిపై డిశంబర్ 31 రాత్రి సుమారు 800 లకు పైగా మోటార్ ట్రాన్స్పోర్ట్ చట్టం ఉల్లంఘనల కింద కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. తాగి వాహనాలు నడుపుతున్న 200 మందిపై కేసు నమోదు చేయడం జరిగిందని, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపుతున్న 89 వాహనాలపై కేసులు చేయడం జరిగినదని, ఉత్సవం, వేడుకలు ఏవైనా ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా సంతోషంగా జరుపుకోవాలని ప్రమాదాలకు దూరంగా ఉండాలని అధికారులు సూచించారు.



## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా

# నియమాలు పాటించాలి

- డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్య లక్ష్మి తెలిపారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ రోడ్డు మీద ప్రయాణం చేయాలని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి డ్రైవర్లకు,ప్రయాణికులకు సూచించారు.బుధవారం సత్తుపల్లి డిపో ఆవరణలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్క డ్రైవర్ డ్రైవింగ్ చేయు సమయంలో మొబైల్ వాడరాదని ఆమె సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన చాలా ప్రమాదకరమని డ్రంక్ అండ్ డ్రైవ్ నిషేధమని అన్నారు. వాహనాన్ని ఓవర్ టేక్ చేయు సమయంలో డ్రైవర్లు జాగ్రత్తతో ఉండాలని అన్నారు. అతివేగం ప్రమాదకరమని వాహనాన్ని నడిపేటప్పుడు నిర్ణీత మార్గంలో రోడ్డు నియమాలు పాటిస్తూ నడపాలని ఆమె సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని డిపో మేనేజర్ సందర్భంగా కోరారు. డిపో నుండి ర్యాలీగా సత్తుపల్లి వేంసూరు రోడ్డు నందు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిపో సిబ్బంది పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమమే పాలకవర్గ లక్ష్యం

**నేలకొండపల్లి, తెలంగాణ ముచ్చట్లు**

రైతుల సంక్షేమమే సోసైటీ పాలకవర్గం లక్ష్యమని రాజేశ్వరపురం ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్, మార్కెట్ కమిటి డైరెక్టర్ తన్నీరు కృష్ణమూర్తి పేర్కొన్నారు. మండలం లోని రాజేశ్వరపురం పీఏసీఎస్ ఆధ్వర్యంలో రూ.24 లక్షలతో నూతనంగా నిర్మించిన స్టోరేజీ కం కార్యాలయం భవనం ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...రైతుల, పాలకవర్గ సౌలభ్యం కొరకు భవనం ను నిర్మించినట్లు తెలిపారు. ధాన్యం కోనుగోలు కేంద్రం ను సోసైటీ పరిధిలోని రైతులు సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. రైతులకు ఎరువులు. విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులకు ప్రయోజనకరమైన వాటి కోసం పాలకవర్గం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో సోసైటీ సీఈవో బీ.వీరబాబు, సోసైటీ వైస్ చైర్మన్ అడపాల రవీంద్రబాబు, డైరెక్టర్స్ పి.శ్రీనివాస్, దండా రంగయ్య, బోనగిరి కిరణ్, దండా శుభాషిణి, నరేష్, వీరభద్రం, రంగా, బీ.నాగేశ్వరరావు, చలవాది యల్లమ్మ. సోసైటీ సిబ్బంది. రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత నియమాలు పాటించండి

**కోదాడ, తెలంగాణ ముచ్చట్లు**

రహదారి భద్రత సమాజంలో అందరి బాధ్యత అని టిపిసిసి చైర్మన్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మునిసిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ లు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో రవాణా శాఖ ఎంవిఐ జిలాని ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల ప్రారంభం సందర్భంగా పట్టణంలోని బిఎస్ఎన్ఎల్, బస్టాండ్ అడ్డాల టాక్సీ డ్రైవర్లకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రమాదాలకు అజాగ్రత్త ఒక్కటే ప్రధాన కారణమని జాగ్రత్తగా ఉంటే ప్రమాదాలు జరగవు అన్నారు ప్రభుత్వం నిర్ణయించిన రోడ్డు భద్రత నిబంధనలను డ్రైవర్లు పాటించాలని సూచించారు. వాహనాల డ్రైవింగ్ లో నిర్లక్ష్యం వహిస్తే తమ ప్రాణం తో పాటు ఇతరుల ప్రాణాలు కూడా పోతాయని హెచ్చరించారు. మద్యపానం సేవించి వాహనాలు నడపడం అతివేగం అజాగ్రత్త, ఓవర్ లోడ్ వంటివి ప్రమాదాలకు కారణం అవుతున్నాయన్నారు. కోదాడ మోటార్ ట్రాన్స్ పోర్ట్ వెహికల్ ఇన్స్పెక్టర్ షేక్ జిలాని మాట్లాడుతూ ప్రతి వాహన డ్రైవర్ రోడ్డు భద్రత నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు నిబంధనలను అతిక్రమించడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. జిల్లా రవాణా శాఖ ప్రమాదాల నివారణకు అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. జనవరి ఒకటి నుంచి జనవరి 31 వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోస్స వాలను నిర్వహించి రోడ్డు భద్రత నిబంధనలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కేవిఎల్ఎన్ ప్రసాద్, లారీ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, బిఎస్ఎన్ఎల్ టాక్సీ అడ్డ అధ్యక్షులు గరిడేపల్లి రమేష్, కార్యదర్శి చేపల శీను, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కు

# నూతన సంవత్సర శుభాకాంక్షలు

- తెలియజేసిన పలుగురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, మిత్రులు శ్రేయోభిలాషులు....*

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు వివిధ శాఖల అధికారులు, మిత్రులు శ్రేయోభిలాషులందు విద్యార్థి విద్యార్థినీలకు ఉపయోగపడే (బుక్స్, పెన్స్, పెన్సిల్, కంపాక్స్ బాక్స్, ప్యాడ్స్) తీసుకొని వచ్చి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# రైతుల పంట బీమా పథకాలను పొడిగించిన కేంద్రం

ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పిఎమ్ఎఫ్ బివై) తో పాటు పునర్వ్యవస్థీకరించిన వాతావరణ ఆధారిత పంటల బీమా (ఆర్ డబ్ల్యూబిసిఐఎస్) పథకాలను కేంద్రం మరో ఏడాదికి పొడిగించింది. దీతో రైతుల పంటలకు మరింత రక్షణ లభించడమే కాకుండా నష్టాల పట్ల ఆందోళన తగ్గనుంది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో నిర్వహించిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఈఏ) బుధవారం సమావేశమై, ఈ నిర్ణయాలు తీసుకుంది. 2025లో తొలి కేబినెట్ భేటీని మోదీ రైతులకు అంకితం చేశారన్న కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్, రైతుల సంక్షేమం గురించి భేటీలో చర్చ జరిగిందని తెలిపారు.



రెండు పంటల బీమా పథకాలను (పిఎమ్ఎఫ్ బివై, ఆర్డబ్ల్యూబిసిఐఎస్) కేంద్రం 202526 వరకు పొడిగించినట్లు అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. వీటిని 15వ ఆర్థిక సంఘం కాలానికనుగుణంగా పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. పిఎమ్ఎఫ్ బివై, ఆర్డబ్ల్యూబిసిఐఎస్ పథకాలకు 202021 నుంచి 202425 ఆర్థిక సంవత్సరం వరకు రూ.66,550 కోట్లు కేటాయించగా, దాన్ని 202122 నుంచి 202526 ఆర్థిక సంవత్సరాలకు గాను రూ.69,515.71 కోట్లకు పెంచారు. రెండు పంటల బీమా పథకాల అమలులో సాంకేతికతను వినియోగించేందుకు రూ.824.77 కోట్ల కార్పస్‌తో ప్రత్యేక నిధి ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. ఈ టెక్నాలజీ వినియోగంతో పంట నష్టం అంచనాలను త్వరగా తెలుసుకోవడమే కాకుండా క్లెయిమ్ సెటిల్‌మెంట్, వివాదాలను తగ్గించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. 50 కిలోల డీఏపీ ఎరువుల బస్తాను రూ.1,350 చొప్పున రైతులకు అందజేసేందుకు రూ.3,850 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని పొడిగిస్తున్నట్లు వెల్లడించారు. ప్యాకేజీ పెంపుతో రైతులకు డీఏపీ ఎరువుల 50 కేజీల బస్తా 1,350 రూపాయలకే అందనుంది.

**కేబినెట్ నిర్ణయాలపై ప్రధాని మోదీ ట్వీట్!**

కేబినెట్ నిర్ణయాలపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. "రైతుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉన్న ప్రభుత్వం మాది. దేశానికి అన్నం పెట్టేందుకు శ్రమించే మన రైతులు గర్వకారణం. 2025 మొదటి క్యాబినెట్ భేటీని రైతుల శ్రేయస్సు కోసం అంకితం చేశాం. వారి విషయంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నందుకు ఆనందంగా ఉంది" అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.



## అయ్యప్ప భక్తులకు ఫారెస్ట్ రూట్ స్పెషల్ పాస్‌లు తాత్కాలికంగా బంద్

ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:

శబరిమల అయ్యప్ప భక్తులకు అలర్ట్. అయ్యప్ప దర్శనం కోసం అటవీ మార్గంలో కాలినడకన వెళ్లే భక్తుల కోసం జారీ చేసే ప్రత్యేక పాస్‌లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు (టీడీబీ) తెలిపింది. వర్చువల్ క్యూ సిస్టమ్, స్పాట్ బుకింగ్ ద్వారా పంబా మీదుగా వచ్చే భక్తులు ఎక్కువ సేపు దర్శనం కోసం వేచి ఉండకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు సభ్యుడు ఏ అజికుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు.

**అటవీ మార్గంలో భారీగా పెరిగిన భక్తులు**

అటవీ మార్గంలో నడిచివెళ్లే 5 వేల మంది భక్తులకు ప్రత్యేక పాస్‌లు జారీ చేసేందుకు అధికారులు ఇటీవలే ఏర్పాట్లు చేశారు. అయితే అటవీ మార్గం గుండా వచ్చే భక్తుల సంఖ్య ఐదు రెట్లు పెరిగింది. ఈ నేపథ్యంలో ప్రత్యేక పాస్‌ల జారీపై ఆంక్షలు విధించారు. తదుపరి నోటీసు వచ్చే వరకు ప్రత్యేక పాస్‌లు జారీ చేయకూడదని ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు (టీడీబీ) ఓ ప్రకటనలో పేర్కొంది.ఫారెస్ట్ రూట్‌లో శబరిమల వెళ్తే స్పెషల్ దర్శనం అటవీ మార్గాల ద్వారా నడిచి వెళ్లే యాత్రికుల కోసం ప్రత్యేక దర్శన ఏర్పాట్లను గత నెలలో చేశారు అధికారులు. నడిచి వెళ్లే భక్తులకు దర్శనం కోసం ప్రత్యేక క్యూ సహా అటవీ శాఖ జారీ చేసిన ప్రత్యేక ట్యాగ్‌లను అందించారు. తాజాగా ఈ ప్రత్యేక పాస్‌లను నిలిపివేస్తున్నట్లు ట్రావెన్‌కోర్ దేవస్వామ్ బోర్డు ప్రకటించింది.

**డిసెంబరు 30న తెరుచుకోనున్న ఆలయం**

మండల పూజ సీజన్ ముగిసిన తర్వాత డిసెంబరు 26న శబరిమల ఆలయాన్ని మూసివేశారు. మళ్లీ డిసెంబర్ 30న మకరవిళక్కు ఉత్సవాల కోసం శబరిమల అయ్యప్ప ఆలయాన్ని తెరిచారు. జనవరి 14వ తేదీన శబరిమలలో మకరవిళక్కు నిర్వహిస్తారు. జనవరి 14వ తేదీన శబరిమల కొండపై అయ్యప్ప భక్తులకు మకర జ్యోతి దర్శనం ఇవ్వనుంది. ఈ ప్రత్యేక ఘట్టానికి దేశవ్యాప్తంగానే కాకుండా, విదేశాల నుంచి కూడా భక్తులు ఏటా పెద్ద సంఖ్యలో హాజరు అవుతారు.



## బోరుబావి పడ్డ చిన్నారి మృతి

- 10రోజులు కష్టపడినా దక్కని ప్రాణం

ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:

రాజస్థాన్‌లోని కోట్‌పుత్లీ జిల్లాలో ప్రమాదవశాత్తూ బోరుబావిలో పడిన మూడేళ్ల బాలిక కథ విషాదాంతమైంది. చిన్నారిని కాపాడేందుకు అధికారులు సుదీర్ఘ ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. భారీ ఆపరేషన్ చేపట్టిన అధికారులు 10రోజుల తర్వాత చిన్నారిని బయటకు బుధవారం రాత్రి వెలికితీశారు. అనంతరం ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు చిన్నారి మృతి చెందినట్లు ధ్రువీకరించారు. అయితే, బోరుబావి నుంచి బయటకు తీసిన సమయంలో బాలికలో ఎటువంటి కదలికలు కనిపించలేదని ఎన్‌డీఆర్ఎఫ్ టీం ఇంఛార్జ్ యోగేశ్ మీనా వెల్లడించారు.

**అసలేం జరిగిందంటే?**

కోట్‌పుత్లీ జిల్లాలోని కిరాట్‌పుర గ్రామానికి చెందిన మూడేళ్ల చేతన డిసెంబరు 23న తన తండ్రితో కలిసి పొలానికి వెళ్లింది. అక్కడ ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తూ బోరుబావిలో పడిపోయింది. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే అధికారులను ఆశ్రయించారు. దీంతో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రంగంలోకి దిగి భారీ ఆపరేషన్ చేపట్టారు. తొలుత హుకప్‌టెక్నిక్‌తో చిన్నారిని బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు. సఫలం కాకపోవడం వల్ల బోరుబావికి సమాంతరంగా సొరంగాన్ని తవ్వారు. ర్యాట్ హోల్ మైనర్స్‌ను రంగంలోదించారు. పాలింగ్ మిషన్‌తో బోర్‌వెల్‌కు సమాంతరంగా 170 అడుగుల సొరంగాన్ని తవ్వారు. ఆమెను చేరుకునే మార్గంలో పెద్ద బండరాయి అడ్డుగా ఉండటం వల్ల ఆపరేషన్‌కు ఆటంకం ఏర్పడింది. ఇదే సమయంలో పైప్‌ల ద్వారా లోపలికి ఆక్సిజన్ పంపించడమే కాకుండా కెమెరాల్లో బాలిక కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలించారు. చివరకు 10రోజుల తర్వాత చిన్నారిని బయటకు తీసుకువచ్చారు. కానీ ఆమె అప్పటికే మృతి చెందింది.



## భోపాల్‌లోని ఓ ఫ్యామిలీకి హ్యాకర్స్ నుంచి తీవ్ర వేధింపులు

ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:

ప్రస్తుత కాలంలో సైబర్ మోసగాళ్లు రెచ్చిపోతున్నారు. మొబైల్ ఫోన్లను హ్యాక్ చేసి వేధింపులకు పాల్పడుతున్నారు. అచ్చం అలాంటి ఘటనే మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లోని ఓ కుటుంబానికి ఎదురైంది. హ్యాకర్ల దెబ్బకు ఆ కుటుంబం మొత్తం గత నెల రోజులుగా ఫోన్స్ వాడటం మానేసింది. అసలు ఆ కుటుంబాన్ని హ్యాకర్లు ఎలా ఇబ్బంది పెట్టారు? వారు పడిన ఇబ్బందులు ఏంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**'దయచేసి నన్ను కాపాడండి'**

'ఎవరైనా దయచేసి నన్ను హ్యాకర్ల నుంచి కాపాడండి' భోపాల్‌కు చెందిన అనిల్ కుమార్ అనే ఓ యువకుడు చేసిన విజ్ఞప్తి ఇది. హ్యాకర్లతో విసిగిపోయిన అతడు గత రెండు నెలల్లో మూడు మొబైల్ ఫోన్లు, సిమ్, ఈమెయిల్ ఐడీలను మార్చాడు. అయినప్పటికీ హ్యాకర్లు నుంచి వేధింపులు తప్పలేదు.

**ఐఫోన్ తీసుకున్నా తప్పని దాడి!**

ఆఖరికి సైబర్ నేరగాళ్ల నుంచి తప్పించుకునేందుకు స్నేహితుడి పేరిట ఐఫోన్ తీసుకున్నాడు. అయినప్పటికీ అనిల్‌కు సైబర్ కేటుగాళ్ల నుంచి వేధింపులు తప్పలేదు. దీంతో అనిల్ కుమార్ కుటుంబం మొత్తం గత నెల రోజులుగా తమ మొబైల్ ఫోన్లను స్విచ్ ఆఫ్ చేశారు.

**దీపావళి నుంచి వేధింపులు**

"నేను భోపాల్‌లోని ఒక ఫార్మాస్యూటికల్ కంపెనీలో ఏరియా మేనేజర్‌గా పనిచేస్తున్నాను. దీపావళి నుంచి హ్యాకర్లు మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు. ఓ రోజు నేను కారులో మా ఫ్యామిలీతో కలిసి వెళ్తుంటే నా మొబైల్‌కి ఒక కంపెనీ నుంచి మెసేజ్ వచ్చింది. నేను కంపెనీ యాజమాన్యానికి ఫిర్యాదు చేశాను. అయినప్పటికీ ఇలాంటి మెసేజ్‌లు మళ్లీ వచ్చాయి. నా నంబర్ నుంచి ఇరుగు పొరుగువారికి, బంధువులకు, నేను పనిచేసే సంస్థ అధికారులకు అసభ్యకరమైన మెసేజ్‌లను హ్యాకర్లు పంపించారు. ఆ మెసేజ్‌లు నేను పంపలేదని అందరికి చెప్పాను. అప్పుడే హ్యాకర్లు నా ఫోన్‌లోని నంబర్లు, మొబైల్ డేటాను హ్యాక్ చేశారని గ్రహించాను" అని అనిల్ కుమార్ తెలిపారు.

**ఫేస్‌బుక్‌లో అసభ్యకర ఫొటోలు**

"ఫోన్ నంబర్లను డిలీట్ చేసి ఒకరోజు ప్రశాంతంగా ఉన్నాం. మరుసటి రోజు ఫేస్‌బుక్‌లో నా, నా భార్యా పిల్లల అసభ్యకరమైన చిత్రాలు పోస్ట్ అయ్యాయి. దీంతో వెంటనే జిల్లా సైబర్ సెల్‌ను ఆశ్రయించాం. సైబర్ నిపుణుల సహాయంతో మా సమస్య తీరిపోయిందనుకున్నాం. కానీ కొన్ని గంటలు తర్వాత మళ్లీ మొబైల్ హ్యాక్ అయ్యింది. నా నంబరు మీద ఇతరులకు మెసేజ్‌లు వెళ్లాయి. నిరాశతో మళ్లీ సైబర్ సెల్‌కి చేరుకున్నాం. పోలీసులు మా మొబైల్స్‌ను తీసుకుని, వారి అధీనంలో ఉంచారు. సైబర్ దాడిని తప్పించుకునేందుకు స్నేహితుడి ఐడీతో ఐఫోన్ కొన్నాను. అందులో కొత్త ఈమెయిల్ ఖాతా, కొత్త సిమ్ వేశాను. దీనితో అతడికి కూడా అభ్యంతరకర మెసేజ్‌లను హ్యాకర్లు పంపారు" అని అనిల్ వాపోయాడు.మా దగ్గర నిల్చోడానికే భయపడుతున్నారు' ఇరుగుపొరుగువారు, స్నేహితులు తమ కుటుంబం దగ్గర నిలబడడానికే భయపడుతున్నారని అనిల్ కుమార్ తెలిపారు. తన భార్యను పుట్టింటికి పంపానని చెప్పుకొచ్చారు. నేను ఎవరితో సన్నిహితంగా ఉంటే వారి మొబైల్‌కు అసభ్యకరమైన మెసేజ్‌లను హ్యాకర్ పంపుతున్నారని వాపోయారు. హ్యాకర్ దెబ్బకి ప్రస్తుతం వాట్సాప్ కూడా వాడటం మానేశానని తెలిపారు. గత నెలరోజుగా తన ఫ్యామిలీ ఫోన్‌ను వాడటం లేదని బాధితుడు పేర్కొన్నారు. మొబైల్ లేకపోవడం వల్ల ఉద్యోగానికి ఇబ్బంది కలుగుతోందని, అయినా తప్పట్లేదని అనిల్ అన్నారు. అయితే బాధితుడి మొబైల్ ఫ్యాక్టరీ రీసెట్ చేసి, ఆయనకు తిరిగి ఇచ్చామని భోపాల్ సైబర్ సెల్ ఎస్ఐ ప్రమోద్ శర్మ తెలిపారు. అయినప్పటికీ అనిల్ మొబైల్‌ను హ్యాక్ చేశారంటూ ఫిర్యాదు వచ్చిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ కేసును రాష్ట్ర సైబర్ సెల్‌కు బదిలీ చేశామని పోలీసులు వెల్లడించారు.



## హోటళ్లలో తనిఖీలు

ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:

హోటళ్లలో జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులు చేస్తున్న తనిఖీల్లో విస్తుపోయే విషయాలు తెలిసొస్తున్నాయి. తాజాగా కొంపల్లిలో ఉలవచారు హోటల్‌లో ఫుడ్ లైసెన్స్ ప్రదర్శనలో లేకపోవడం, కుళ్లిపోయిన టమాటాలు, సింథటిక్ ఫుడ్ కలర్స్ వినియోగిస్తున్నట్లు ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారుల తనిఖీల్లో తేలింది. వంటగది అపరిశుభ్రంగా ఉందని, ఫ్రిజ్‌లో చికెన్, మటన్ పచ్చి మాంసాన్ని కలిపి ఉంచినట్లు గుర్తించారు. కొంపల్లిలో ట్రైన్ థీమ్ రెస్టారెంట్‌లో అపరిశుభ్రంగా వంటగది ఉందని, వెజ్ అండ్ నాన్‌వెజ్ కలిపి ఫ్రిజ్‌లో పెట్టారని తేల్చారు. మల్నాడ్ కిచెన్ స్టోరేజీలో పలు చోట్ల ఎలుకల మలమూత్రాలను ఉన్నట్లు గుర్తించారు. వంటగది, ఫ్లోరింగ్‌లు అస్సలు శుభ్రంగా లేవని, సింథటిక్ కలర్స్ వినియోగిస్తున్నారని, గోడలు జిడ్డుగా ఉన్నాయని, టైల్స్ విరిగిపోయాయని అధికారులు తెలిపారు. సంబంధిత నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులు జరిమానాలు విధించారు.



## హోటల్‌కు తీసుకెళ్లి తల్లి, నలుగురు చెల్లెళ్లు హత్య

ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:

ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలోని ఓ హోటల్ గదిలో ఓ వ్యక్తి తన తల్లిని, నలుగురు చెల్లెళ్లను హత్య చేసిన ఘటనలో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. వారిని హత్య చేసిన అనంతరం నిందితుడు అర్షద్ విడుదల చేసిన వీడియో తాజాగా బయటకు వచ్చింది. కొందరు వ్యక్తులు తన చెల్లెళ్లను ఇతరులకు విక్రయించడానికి ప్రయత్నించారని, అందువల్లే తన తండ్రితో కలిసి ఈ ఘోరానికి ఒడిగట్టానని వెల్లడించాడు

"మా పొరుగున ఉన్న వ్యక్తులనుంచి వచ్చిన వేధింపుల కారణంగా ఈ తీవ్ర నిర్ణయం తీసుకున్నాను. నా తల్లి, తోబుట్టువులను నేను చంపేశాను. ఈ వీడియో పోలీసులకు అందగానే బాధ్యులు ఎవరో తప్పక తెలిసిపోతుంది. మా ఇల్లు కబ్జా చేయాలని చూశారు. వారి ఆక్రమణలను అడ్డుకునేందుకు యత్నించాం. కానీ మా మాట ఎవరూ వినలేదు. 15 రోజులుగా చలిలో తిరుగుతూ, ఫుట్‌పాత్ మీదే నిద్రపోతున్నాం. పిల్లలు అలా చలిలో తిరగడం నచ్చలేదు. పత్రాలు మావద్దే ఉన్నా ఇప్పటికే సగం ఇల్లు వారి చేతిలోకి వెళ్లిపోయింది" అని అర్షద్ ఆ వీడియోలో వెల్లడించాడు. మణికట్టు నరాలు కోసి, ఊపిరాడకుండా చేసి వారిని చంపినట్లు చెప్పాడు. వారి మృతదేహాలను వీడియోలో చూపించాడు.

తమ కుటుంబ పరిస్థితికికారణమైన పలువురి పేర్లను వెల్లడించాడు. "వారంతా లాండ్ మాఫియాలో భాగం. వారు ఆడపిల్లలను అమ్మేస్తుంటారు. నా తండ్రిని, నన్ను తప్పుడు కేసులో ఇరికించి, నా చెల్లెళ్లను అమ్మేయాలనుకున్నారు. వాళ్లను హైదరాబాద్ తీసుకెళ్లి అమ్ముతుంటే మేం చూడాలా..? అలాంటి పరిస్థితి మాకు రాకూడదు అనుకున్నాం. అందుకే వారిని చంపేశా. ఉదయం కల్లా నేను కూడా బతికి ఉండకపోవచ్చు. మేం బదాయూ ప్రాంతం వాళ్లం. మా సమీప బంధువు వద్ద ఇంటికి సంబంధించిన ఆధారాలున్నాయి. మేం బంగ్లాదేశీయులం అంటూ తప్పుడు ప్రచారంచేస్తున్నారు. సహాయం కోసం ఎంతోమంది వద్దకు వెళ్లాం. బతికుండగా మాకు ఎలాంటి న్యాయం దక్కలేదు. చనిపోయిన తర్వాత అయినా మాకు న్యాయం దక్కేలా చూడండి. వారికి కఠిన శిక్ష విధించండి. మా ఇల్లును ఆక్రమించుకున్న వారికి ప్రభుత్వంలోని పెద్దలతో సంబంధాలున్నాయి" అంటూ ఈ వీడియోలో వాపోయాడు.

తమ మరణం తర్వాత ఇంటి స్థలాన్ని ప్రార్థనామందిరానికి కేటాయించాలని, ఇంట్లోని వస్తువులను అనాథాశ్రమానికి ఇవ్వాలని, అలా అయితేనే తమ ఆత్మలకు శాంతి కలుగుతుందని వ్యాఖ్యానించాడు. ఈ హత్యల తర్వాత అర్షద్ కూడా ఆత్మహత్య చేసుకోవాలని భావించినట్లు తెలుస్తోంది. కాగా ప్రజలంతా న్యూఇయర్ సంబరాల్లో ఉండగా, లఖ్‌నవూలోని నాకా ప్రాంతంలో ఒక హోటల్‌లో ఈ రోజు ఉదయం హత్యలు వెలుగుచూశాయి. అతడి చెల్లెళ్ల వయసు 19 నుంచి 9 ఏళ్ల మధ్యలోఉంది. ఘటనా స్థలంలోనే నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతుల్లో అర్షద్ తల్లి ఆష్మా సహా, తన నలుగురు చెల్లెళ్లు రహ్మాన్ (18), అల్సియా (19), అక్ష (16), ఆలియా (9) ఉన్నారు.

## తీన్మార్ మల్లన్నను కలిసిన సాయి చరణ్ పటేల్

తెలంగాణ ముచ్చట్లు ఇంటర్నల్ డెస్క్



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం నీలికుర్తి గ్రామానికి పీ హెచ్ సి హాస్పిటల్ మంజూరు చేయాలని మరిపెడ మండలానికి సంబంధించిన ఇంటర్ బీటెక్ హైదరాబాద్ లో చదువుతున్న విద్యార్థులు కాలేజీ ఫీజులు అధికంగా కాలేజీ యాజమాన్యం తీసుకుంటున్నారని. కాలేజీల యాజమాన్యంతో మాట్లాడి వారికి ఫీజ్ తగ్గింపు చేయాలని కోరారు.



## ఖాళీ చేయమని ముందే చెప్పాం.. నిర్లక్ష్యంగా ఉన్నారు..

- చెరువుల హద్దులను ఆక్రమిస్తే నోటీసులివ్వనక్కర్లేదు..
- ఖాజాగూడ కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్

తెలంగాణ ముచ్చట్లు ఇంటర్నల్ డెస్క్

ఖాజాగూడలోని భగీరథమ్మ చెరువు, తౌటోని కుంటల్లో మంగళవారం హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు సీరియస్ అయింది. మరోవైపు కూల్చివేతల బాధితులంతా హైడ్రా చర్యలను నిరసించారు. ఈ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ బుధవారం ఖాజాగూడ కూల్చివేతలపై ఓ ప్రకటన విడుదల చేశారు. తమ నివాసాల్లోకి వరదనీరు వస్తున్నదంటూ చెరువు ఆక్రమణలపై స్థానికుల ఫిర్యాదు మేరకు భగీరథమ్మచెరువు, తౌటోనికుంటలను రెండుసార్లు క్షేత్రస్థాయిలో హైడ్రా బృందం పర్యటించిందని రంగనాథ్ పేర్కొన్నారు. ఆ తర్వాత గత నెల 28వ తేదీన బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో కమర్షియల్ షాప్ ఓనర్స్, రియల్ ఎస్టేట్ డెవలపర్స్, శిఖం పట్టాదార్లతో సమావేశమయ్యామని, అదే సమయంలో గూగుల్ మ్యాపులను చూపించి ఆక్రమణలపై వివరించామని తెలిపారు. ఎనిమిదేళ్ల కిందటే తౌటోనికుంటకు ఫైనల్ నోటిఫికేషన్, భగీరథమ్మ చెరువుకు ప్రిలిమినరీ నోటిఫికేషన్ ఇచ్చి ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌ల హద్దులను నిర్ధారించారని రంగనాథ్ తెలిపారు. నవంబర్‌లో భగీరథమ్మ చెరువులో భవన నిర్మాణ వ్యర్థాలను డంప్ చేస్తున్న కంపెనీ యజమానిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. అదేవిధంగా భగీరథమ్మ చెరువు, తౌటోనికుంటల బఫర్‌జోన్‌లో ఆక్రమణలకు పాల్పడుతున్న వారిని హైడ్రా కార్యాలయంలో జరిగిన మీటింగ్‌లోనే నాలుగైదురోజుల్లో ఖాళీ చేయాలని హెచ్చరించినా వారు ఖాళీ చేయకపోవడంతో డిసెంబర్ 30వ తేదీన నోటీసులిచ్చి 31న కూల్చేశామని తెలిపారు. వాటర్‌బాడీస్‌ను ఆక్రమించిన వారికి ఎటువంటి నోటీసులివ్వకుండానే కూల్చేసే అధికారముంటుందంటూ మున్సిపల్ యాక్ట్, సుప్రీంకోర్టు తీర్పులు చెబుతున్నాయని రంగనాథ్ పేర్కొన్నారు. తౌతోనికుంట, భగీరథమ్మ చెరువుల ఆక్రమణలకు సంబంధించిన గూగుల్ చిత్రాలను పత్రికలకు విడుదల చేశారు.



## నగరంలో పలు చోట్ల డీసీఏ దాడులు

ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:

అనుమతి లేకుండా అక్రమంగా ఔషధాలు తయారు చేస్తున్న ఫార్మా కంపెనీపై డీసీఏ అధికారులు దాడులు జరిపారు. ఈ దాడుల్లో రూ.2కోట్ల విలువ చేసే ఔషధాలను సీజ్ చేసి, సదరు తయారీ కంపెనీకి నోటీసులు జారీ చేశారు. డీసీఏ డీజీ వి.బి.కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం...సంగారెడ్డి జిల్లా, బొల్లారం గ్రామంలోని 'అక్రాన్ ఫార్ములేషన్స్ ఇండియా ప్రై.లి.' అనే ఫార్మా కంపెనీ డీసీఏ అనుమతి తీసుకోకుండా, ఔషధాలు తయారు చేయడానికి అవసరమైన ఎలాంటి వసతులు లేకుండానే అక్రమంగా ఎస్పర్‌ఫ్లెక్స్ క్రీమ్, మెద్పుర ఆయింట్‌మెంట్, అమోనియం లాక్టేట్ లోషన్, అమోనియం లాక్టైట్ క్రీమ్‌లను పెద్ద ఎత్తున తయారు చేసి మార్కెట్లోకి సరఫరా చేస్తున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న డీసీఏ అధికారులు మంగళవారం సదరు తయారీ కంపెనీపై దాడులు జరిపారు. ఈ దాడుల్లో రూ.2కోట్ల విలువ చేసే ఔషధాలను సీజ్ చేసి, ఔషధ తయారీ కంపెనీకి నోటీసులు జారీచేశారు.మరో కేసులో నకిలీ ఔషధాలు సీజ్ అలర్జీ, ఆస్తమా వంటి సమస్యలకు వినియోగించే 'మాంటెక్ఎల్‌సి' నకిలీ టాబ్లెట్లు సరఫరా చేస్తున్న పలు ఫార్మా ఏజెన్సీలపై డీసీఏ అధికారులు దాడులు జరిపారు. ఈ దాడుల్లో మలక్‌పేట, సంతోష్‌నగర్‌లోని హైపర్ ఫార్మా ఏజెన్సీలో పెద్ద ఎత్తున నకిలీ మాంటెక్ఎల్‌సి టాబ్లెట్లను గుర్తించి సీజ్ చేశారు. ఈ మేరకు సదరు ఏజెన్సీతో పాటు తయారీ కంపెనీకి నోటీసులు జారీచేశారు

గురువారం 02–01–2025

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# రైల్వే స్టేషన్‌కు మహర్దశ

- ఈ ఏడాది మారనున్న పెద్దపల్లి జంక్షన్ రూపురేఖలు
- అందుబాటులోకి రానున్న బోగీల క్లీనింగ్ షెడ్

**పెద్దపల్లి,తెలంగాణ ముచ్చట్లు:**

కొత్త సంవత్సరంలో పెద్దపల్లి రైల్వే స్టేషన్‌కు మహర్దశ పట్టనుంది. ఇన్నాళ్లూ సాధారణ జంక్షన్ కొనసాగుతుండగా ఈ ఏడాదిలో రాష్ట్రంలో ప్రధానమైన జంక్షన్‌గా మార్చేందుకు రైల్వే శాఖ సమాయత్తమవుతోంది. త్వరలోనే కాజీపేటలో డివిజన్ కేంద్రం ఏర్పాటు కానుండగా పెద్దపల్లి స్టేషన్ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయి. స్టేషన్‌లోని సరకు రవాణా ప్లాట్‌ఫాంను రైల్వే శాఖ ప్యాసింజర్ బోగీల అవసరాలకు వినియోగించుకునే యత్నాలు జరుగుతున్నాయి. అమృత్‌భారత్ స్టేషన్ నమూనాను పూర్తిగా మార్చేందుకు పనులు నిలిపివేసిన అధికారులు సింగరేణి బొగ్గు గనులు స్ఫురించేలా నమూనాను రూపొందిస్తున్నారు.

**రూ.26 కోట్లతో ఆధునికీకరణ పనులు**

ప్రయాణికుల రవాణాతో వచ్చే ఆదాయం పెరగడంతో ఎన్ఎస్‌జీ(నాన్ సబర్బన్ గ్రేడ్)4 స్థాయికి ఎదిగిన పెద్దపల్లి స్టేషన్‌ను ఆధునికీకరించేందుకు కేంద్రం అమృత్‌భారత్ స్టేషన్‌గా ఎంపిక చేసి, రూ.26 కోట్లు మంజూరు చేసింది. తాజాగా స్టేషన్ డిజైన్‌ను మార్చడంతో నిర్మాణ వ్యయం పెరగనుంది.

ప్లాట్‌ఫాంలపై పూర్తిగా కవరింగ్ షెడ్ల నిర్మాణం, నాలుగో ప్లాట్‌ఫాం విస్తరణ, కాలినడకన వంతెనకు అదనంగా రెండు లిఫ్ట్‌లు, ఎస్కలేటర్ల నిర్మాణం చేపడతారు. అన్ని ప్లాట్‌ఫాంపై ఇరువైపులా శౌచాలయాలు(మరుగుదొడ్లు) నిర్మిస్తారు. ఒకటో ప్లాట్‌ఫాంపై ప్రస్తుతమున్న మొదటి, జనరల్ తరగతి వెయిటింగ్ హాల్‌ను విస్తరించి, అదనంగా ఏసీ వెయిటింగ్ హాల్ నిర్మిస్తారు.

ప్రస్తుతమున్న ఆటో టికెట్ ట్రెల్లింగ్ మిషన్‌కు అదనంగా మరోటి ఏర్పాటు చేయనున్నారు. టికెట్ బుకింగ్ కౌంటర్‌ను ఆధునికీకరించడంతో పాటు ప్రస్తుతమున్న హాల్‌ను విస్తరిస్తారు. స్టేషన్ ముందు భాగం డిజైన్ మార్చినప్పటికీ స్టేషన్ లోపలి వైపు పనులు మొదలయ్యాయి.

కరీంనగర్ వైపు బైపాస్ రైలు మార్గం నిర్మాణం పనులు వేగంగా జరుగుతున్నాయి. వరంగల్, కాజీపేటల నుంచి కరీంనగర్ వైపు వెళ్లే రైళ్లకు హాల్టింగ్ కల్పించేందుకు బైపాస్ మార్గంలోనే స్టేషన్ నిర్మాణం పనులు మొదయ్యాయి.

ఇక ప్రస్తుత సరకుల రవాణా ప్లాట్‌ఫాంను దూర ప్రాంతం నుంచి వచ్చే రైలు బోగీలను శుభ్రం చేసేందుకు క్లీనింగ్ షెడ్డుగా మార్చాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది.

ముంబాయి నుంచి వచ్చే రైలు బోగీలను కాజీపేట వరకు నడిపించి, అక్కడే శుభ్రం చేయాలా! పెద్దపల్లిలోనే క్లీనింగ్ షెడ్డు ఏర్పాటు చేయాలా? అనే అంశంపై అధికారులు తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఈ ఏడాదిలోనే షెడ్డు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చే అవకాశముంది.

డ్రైపోర్టు దిశగా అడుగులు

సుల్తానాబాద్ ప్రాంతంలో భూతల ఓడరేవు నిర్మాణానికి కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 2008లో సర్వే చేసి నివేదికను కేంద్రానికి అందజేసింది. అనంతరం మారిన రాజకీయ పరిస్థితులు, రాష్ట్రావిర్భావంతో ప్రతిపాదన మరుగున పడింది. పారిశ్రామిక ప్రాంతాలైన రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లికి చేరువగా ఉండటం, ఇక్కడే పలు భారీ పరిశ్రమలున్నందున స్థానికంగా డ్రైపోర్టు ఏర్పాటు చేస్తే ఉమ్మడి కరీంనగర్ పాటు ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్ జిల్లాలకు ప్రయోజనం కలుగుతుంది. రాష్ట్రంలో ప్రస్తుతం హైదరాబాద్‌లోని సనత్‌నగర్, నాగులపల్లిల్లో డ్రైపోర్టు టెర్మినల్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ క్రమంలో సుల్తానాబాద్ రైల్వే స్టేషన్‌లోని సరకు రవాణా షెడ్‌ను మరింత అభివృద్ధి చేసి, పెద్దపల్లిలోని షెడ్‌ను పూర్తిగా తరలించే ప్రక్రియపై అధికారులు సమాలోచనలు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో ఆహారశుద్ధి తదితర పరిశ్రమల ఏర్పాటు అవకాశాలను మెరుగుపరిచేందుకు డ్రైపోర్టు ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. ఉత్తర తెలంగాణకు ప్రధాన రవాణా హబ్‌గా ఎదిగేందుకు డ్రైపోర్టు దోహదపడుతుంది.






# న్యూఇయర్ వేడుకల్లో ఉగ్రదాడి!

**ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:**

నూతన సంవత్సరం వేళ అమెరికాలో జనాలపైకి ఓ వాహనం దూసుకెళ్లిన ఘటనలో 10 మంది మృతి చెందారు. మరో 30 మందికి గాయాలైనట్లు సమాచారం. వేగంగా ఓ వాహనం దూసుకొచ్చిందని, అనంతరం డ్రైవర్ బయటకు వచ్చి జనాలపై కాల్పులు జరిపినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. లూసియానాలోని న్యూ ఆర్లీన్స్‌లో జరిగిందీ ప్రమాదం.

**అనుమానితుడి కాల్చివేత**

న్యూ ఆర్లీన్స్‌లో ఉన్న కెనాల్ అండ్ బోర్బన్ స్ట్రీట్ కూడలిలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. స్థానిక స్టేడియంలో ఇదే రోజు సాయంత్రం షుగర్ బౌల్ కాలేజీ ఫుట్‌బాల్ ప్లేఆఫ్ మ్యాచ్ జరగనుంది. దీంతో ఆ ప్రాంతంలో భారీ సంఖ్యలో జనాలు గుమికూడారు. అదే సమయంలో వేగంగా ఓ వాహనం దూసుకొచ్చింది. అందులో నుంచి బయటకు వచ్చిన డ్రైవర్, సమూహంపై కాల్పులు జరిపాడు. అప్పటికే 10 మృతి చెందగా దాదాపు 30 మంది గాయపడ్డారు. వెంటనే స్పందించిన పోలీసులు అతడిపై కాల్పులు జరిపారు. దీంతో అతడు హతమైనట్లు అధికారులు వెల్లడించారు.

**అది ఉగ్రదాడి: మేయర్**

ఈ దాడి ఉద్దేశపూర్వకంగా చేసినట్లు అనుమానిస్తున్నామని నగర పోలీసులు వెల్లడించారు. ఈ దుశ్చర్యను ఉగ్రదాడిగా నగర మేయర్ లాటోయా కాంట్రెల్ పేర్కొన్నారు. ఎఫ్‌బీఐ మాత్రం దీనిని తోసిపుచ్చింది. ఉగ్రదాడి కాదని అసిస్టెంట్ ఎఫ్‌బీఐ ఏజెంట్ ప్రకటించారు. అయితే, ఘటనా స్థలంలో పేలుడు పదార్థాలు గుర్తించామని, ఉగ్ర కోణంలోనూ దర్యాప్తు చేస్తామన్నారు.




# హెచ్1బీలో భారీ సంస్కరణలు అవసరం

**ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:**

హెచ్1బీ వీసాలకు స్ట్రాంగ్‌గా సపోర్ట్ చేస్తూ గత వారం గొంతెత్తిన టెస్లా కార్ల కంపెనీ అధినేత ఎలాన్ మస్క్ తాజాగా వెనక్కి తగ్గారు. వాటి కోసం యుద్ధానికైనా సిద్ధమేనంటూ అన్న ఆయన గొంతును సవరించుకున్నారు. విచ్ఛిన్నమైన ఆ విధానంలో భారీ సంస్కరణలు అవసరమంటూ తాజాగా ఆయన అభిప్రాయపడ్డారు.

"స్పేస్ ఎక్స్, టెస్లా వంటి వందలాది కంపెనీలను స్థాపించిన నాలాంటి వ్యక్తులు అమెరికాను బలంగా తయారు చేయడంలో హెచ్1బీ వీసాలదే కీలక పాత్ర. స్వేచ్ఛ, అవకాశాలకు గమ్య స్థానం అమెరికా. అందుకే హెచ్1బీ వీసాలపై ఎవరితోనైనా సరే నేను పోరాడటానికి సిద్ధమే" అని గత వారం మస్క్ పేర్కొన్నారు.అయితే తాజాగా ఆయన కామెంట్స్‌పై ఓ నెటిజన్ స్పందించారు. "ప్రపంచంలోనే అత్యంత నిపుణులైన వ్యక్తులకు అమెరికా గమ్యస్థానం కావాల్సిందేనని, కానీ ప్రస్తుత హెచ్1బీ వీసాల వ్యవస్థ వీటికి పరిష్కారం కాదంటూ ఆ నెటిజన్ తన అభిప్రాయాన్ని తెలియజేశారు. దీంతో ఈ విషయంపై ఆదివారం మరో సారి మస్క్ స్పందించారు."కనీస వేతనాన్ని గణనీయంగా పెంచి, దాంతో పాటు హెచ్1బీ వీసా నిర్వహణ వ్యయాన్ని అదనంగా చేర్చితే ఈ సమస్యను సులభంగా పరిష్కరించవచ్చు. దీని వల్ల దేశీయంగా నిపుణులను నియమించుకోవడం కంటే విదేశాల నుంచి తీసుకురావడం మరింత భారం అవుతుంది. విచ్ఛిన్నమైన ఈ విధానంలో భారీ సంస్కరణలు అవసరం అనే విషయంలో నేను చాలా క్లారిటీతో ఉన్నాను" అని ఎక్స్ వేదికగా మస్క్ పేర్కొన్నారు.

**ఎక్స్ ఖాతాకు క్రిప్టో కరెన్సీ పేరు పెట్టుకున్న మస్క్!**

ఇదిలా ఉండగా, మస్క్ తాజాగా తన ఎక్స్ అకౌంట్ పేరును 'కేకియస్ మాక్సిమస్'గా మార్చుకున్నారు. అయితే క్రిప్టో కరెన్సీకి సపోర్ట్‌గా ఆయన ఈ పేరు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. కేకియస్ అనేది ఒక క్రిప్టో కరెన్సీ టోకెన్. పలు బ్లాక్ చెయిన్ ప్లాట్ ఫామ్స్‌లో ఇది అందుబాటులో ఉంది. ఈ క్రిప్టో ఇటీవల కాలంలో చాలా పాపులర్ అయ్యింది. ఈ నేపథ్యంలో మస్క్ ఆ కరెన్సీ పేరును తన బయోలో చేర్చారని తెలుస్తోంది.



# ట్రంప్ మాకు ఫుల్ సపోర్ట్! రష్యాను ఎలాగైనా అడ్డుకుంటాం

- జెలెన్‌స్కీ

**ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:**

ఉక్రెయిన్ రష్యాల మధ్య ఉద్రిక్తతలు ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. తమ దేశానికి శాంతిని బహుమతిగా ఎవరూ ఇవ్వలేరని ఆయన అభిప్రాయపడ్డారు. అదే విధంగా అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తమ వైపే ఉన్నారని ఆయన చెప్పుకొచ్చారు. కొత్త ఏడాది సందర్భంగా ప్రజలను ఉద్దేశిస్తూ ఆయన విడుదల చేసిన ఓ వీడియోలో ఈ వ్యాఖ్యలు చేశారు."శాంతిని మాకు ఎవ్వరూ బహుమతిగా ఇవ్వలేరని తెలుసు. అయితే 34 నెలలుగా రష్యా చేస్తున్న దురాక్రమణను అడ్డుకోవడంలో అమెరికా మా వైపే ఉంటుందని నేను బలంగా విశ్వసిస్తున్నాను. రష్యా అధ్యక్షుడు పుతిన్ దూకుడును ట్రంప్ ఆపుతారని అనడంలో మాకు ఎటువంటి సందేహాలు లేవు. ఇరు పక్షాలను శాంతపరచడానికి ఇది సాధారణ వీధి గొడవ కాదు. ఇప్పుడు రష్యా మీకు షేక్ హ్యాండ్ ఇస్తే, రేపు చంపదని గ్యారెంటీ కూడా లేదు. అయితే రష్యన్లకు స్వేచ్ఛ అన్న, స్వేచ్ఛగా ఉండేవారన్న భయం. కొత్త ఏడాదిలో ఉక్రెయిన్ బలంగా ఉండటానికి మనమందరం అందరం కలిసి పోరాడాలి" అని జెలెన్‌స్కీ పేర్కొన్నారు.2022 ప్రారంభం నుంచే రష్యా ఉక్రెయిన్‌ల మధ్య భీకర యుద్ధం నడుస్తోంది. ఇప్పట్లో ముగింపు ఛాయలు ఎక్కడా కనిపించట్లేదు. కీవ్‌తో యుద్ధంలో దాదాపు 10 వేల మంది నార్త్ కొరియా సైనికులు మాస్కో తరపున పోరాడుతున్నారు. అయితే తొలుత వారికి ప్రత్యేక శిక్షణ ఇప్పించి యుద్ధంలో దింపినప్పటికీ, భాష సమస్య కారణంగా వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారట. కీవ్ బలగాల చేతుల్లో హతమవుతున్నారని కూడా పలు కథనాలు వెల్లడిస్తున్నాయి. యుద్ధం నేపథ్యంలో అమెరికా ఉక్రెయిన్‌కు అండగా నిలిచిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అగ్రరాజ్యం 2022 నుంచి కీవ్‌కు ఇప్పటివరకు 62 బిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను అలాగే ఇతర సాయాన్ని అందించింది. కానీ రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి తాను ముగింపు పలుకుతానంటూ అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పలు మార్లు వెల్లడించారు. ఆయన అధికారాన్ని చేపట్టిన తర్వాత యుద్ధం ఆగుతుందా, శాంతి ప్రక్రియకు ఎలాంటి ప్లాన్ అమలుచేయనున్నారో తెలియాల్సి ఉంది.



# అక్టోబర్ 7 దాడుల సూత్రధారి 'అబ్దుల్ హదీ సబా' హతం

**ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఇజ్రాయెల్ హమాస్‌ల మధ్య పోరు క్రమంగా విస్తరిస్తోంది. ఈ నేపథ్యంలో హమాస్ జరిపిన అక్టోబరు 7 నాటి దాడుల కీలక సూత్రధారిని తాము హతమార్చామని ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) తాజాగా ప్రకటించింది.'అక్టోబరు 7 దాడుల వెనుకున్న కీలక సూత్రధారి, హమాస్ టాప్ కమాండర్ అయిన అబ్దుల్ హదీ సబాను హతమార్చాం. సబా అనేక ఉగ్రవాద దాడులకు నాయకత్వం వహించాడు. ఆ నాటి దాడులకు కారకులైన మిగతా వారిని కూడా హతమార్చే వరకు మా ఆపరేషన్‌ను కొనసాగిస్తాం' అని ఐడీఎఫ్ తెలిపింది.

**అరౌరీని హతమార్చింది కూడా మేమే!**

మరోవైపు గతేడాది జనవరిలో హమాస్ నాయకుడు సలేహ్ అరౌరీని తామే హతమార్చామని ఇజ్రాయెల్ ధ్రువీకరించింది. లెబనాన్‌పై జరిగిన దాడుల్లో హమాస్ డిప్యూటీ పొలిటికల్ హెడ్, మిలిటెంట్ వింగ్ వ్యవస్థాపకుడు అరౌరీతో సహా మరో ఐదుగురు హతమయ్యారు.2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ తీవ్రమైన దాడి చేసింది. ఈ దాడిలో సుమారు 1,200 మందికి పైగా ఇజ్రాయెల్ పౌరులు ప్రాణాలు కోల్పోయారు. అంతేకాదు హమాస్ 251 మందిని బంధించి గాజాకి తీసుకెళ్లింది. మధ్యలో తాత్కాలికంగా జరిగిన కాల్పుల విరమణ ఒప్పందం వేళ కొందరు బందీలు విడుదల చేసింది. కానీ ఇంకా 97 మంది హమాస్ చెరలోనే ఉండిపోయారు. అయితే ఆ తరువాత జరిగిన పలు ఘటనల్లో మరికొందరు మృతి చెందారు. ప్రస్తుతం 51 మంది మాత్రమే సజీవంగా ఉన్నట్లు ఇజ్రాయెల్ మీడియా చెబుతోంది. హమాస్ దాడికి ప్రతీకారంగా ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇప్పటి వరకు 45,541 మంది ప్రాణాలు కోల్పోయారు. 1,08,338 మందికి పైగా గాయాలపాలయ్యారని పాలస్తీనా ఆరోగ్యమంత్రిత్వ శాఖ చెబుతోంది.



# ఎండల్లో 2024 రికార్డు

- 1901 తర్వాత భారత్‌లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు

**ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:**

అధిక ఉష్ణోగ్రతల్లో 2024 సంవత్సరం కొత్త రికార్డును సృష్టించింది. 1901 తర్వాత అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైంది గత ఏడాదేనని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) వెల్లడించింది. భారత్‌లో కనిష్ఠ ఉష్ణోగ్రతల్లో 1991 - 2020 మధ్య దీర్ఘకాల సగటు కంటే 2024లో 0.90 డిగ్రీల ఉష్ణోగ్రత ఎక్కువగా నమోదయ్యిందని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర తెలిపారు.గత ఏడాది వాతావరణ పరిస్థితులపై బుధవారం ఆయన వర్చువల్ ప్రెస్ మీట్ నిర్వహించారు. భారత్‌లో భూ ఉపరితల వార్షిక వాయు ఉష్ణోగ్రత సైతం దీర్ఘకాల సగటు కంటే 0.65 డిగ్రీలు ఎక్కువగా నమోదైనట్టు చెప్పారు. ఇంతకుముందు అత్యధికంగా 2016లో 0.54 డిగ్రీలు నమోదయ్యిందని గుర్తు చేశారు.


# మున్సిపల్ కౌన్సిలర్ అర్ధనగ్న ప్రదర్శన

**జమ్మికుంట,,తెలంగాణ ముచ్చట్లు:**

పుర పరిధిలోని రామన్నపల్లి శ్మశానవాటిక నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరుతూ 3వ వార్డు కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్ అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం సందర్భంగా కార్యాలయం ముందు కౌన్సిలర్ ఫ్లెక్సీతో నిరసన తెలిపారు. దీంతో ఓ సహచర కౌన్సిలర్ వచ్చి రవీందర్‌కు నచ్చజెప్పి సమావేశ హాల్‌కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కమిషనర్ అయాజ్ మాట్లాడుతూ.. నాలుగేళ్ల క్రితమే శ్మశాన వాటిక నిర్మాణానికి రూ.20 లక్షలు కేటాయించామని.. స్థల సమస్య, స్థానికుల అభ్యంతరాలతో పనులు చేపట్టక నిధులు రద్దయ్యాయని తెలిపారు. ప్రభుత్వ నిధులు వచ్చాక శ్మశానవాటిక నిర్మాణానికి నిర్ణయం తీసుకుంటామని చైర్మన్, కమిషనర్‌లు పేర్కొన్నారు.

**కౌన్సిల్ అత్యవసర సమావేశం**

జమ్మికుంట: పుర పరిధిలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు జమ్మికుంట మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం చైర్మన్ రాజేశ్వర్‌రావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. 30 వార్డులకు గాను 19 అంశాలను సమీక్షించి పనులు చేపట్టాలని నిర్ణయించారు. ప్రజా మరుగుదొడ్లకు, పార్కులు, జిమ్ కేంద్రాలకు మరమ్మతులు చేపట్టాలని.. డీఆర్‌సీసీ కేంద్రంలో లైట్లు, సీసీ కెమెరాలు, బోరుబావి ఏర్పాటు చేయాలని తీర్మాణించారు. కమిషనర్ అయాజ్, పుర వైస్ చైర్‌పర్సన్ స్వప్న, మేనేజర్ రాజిరెడ్డి, ఏఈ నరేశ్, టీపీవో శ్రీధర్, జేఏవో రాజశేఖర్‌రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ మహేశ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.






# ఈ ఏడాది ఉప ఎన్నికలు రావచ్చు: కేటీఆర్

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

ఏసీబీ కేసు, ఈడీ నోటీసును న్యాయపరంగా ఎదుర్కొంటానని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. ఫార్ములా ఈ రేస్ కేసు ఏసీబీ పెట్టిన అవినీతి లేని మొదటి కేసు అని పేర్కొన్నారు. ఇవాళ ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఏడాదిగా ప్రయత్నించి తనపై ఆరో అంశంపై కేసు పెట్టారని తెలిపారు. ఫార్ములా ఈ రేసుకు అప్పుడు మంత్రిగా తాను అనుమతిస్తే ఇప్పుడు రద్దు చేశారని చెప్పారు. తాను తప్పు చేస్తే సీఎం రేవంత్‌రెడ్డిది ఎలా ఒప్పు అవుతుందని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లపై త్వరలో సుప్రీంకోర్టుకు వెళ్తామని తెలిపారు. ఈ సంవత్సరంలోనే ఉప ఎన్నికలు రావచ్చని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకుండా కాంగ్రెస్ మోసం చేస్తోందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు భరోసాతో రైతుల నుంచి తిరుగుబాటు వస్తుందని పేర్కొన్నారు. కేసీఆర్ తమ ట్రంప్ కార్డు, ప్రజల్లోకి ఎప్పుడు రావాలో ఆయనకు తెలుసని వ్యాఖ్యానించారు. జడ్జి అడిగే ప్రశ్నలకు ఏజీ దగ్గర సమాధానం లేదని తెలిపారు. ఆర్ఆర్ఆర్ విషయంలో రూ.12 వేల కోట్లు నష్టం చేస్తున్నారని, ఖాజాగూడ భూములపై కన్నేసి పేదలను రోడ్డుపాలు చేశారని ఆరోపించారు. రూ.1.38 లక్షల కోట్లు అప్పు చేసి దిల్లీకి రూ. వేల కోట్లు పంపుతున్నారని వ్యాఖ్యానించారు.ఫిబ్రవరి లేదా మార్చిలో బీఆర్ఎస్ బహిరంగ సభ : తనపై ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు చేసిన వ్యాఖ్యలకు కేటీఆర్ స్పందించారు. నిర్మాత దిల్ రాజువి రెండు సినిమాలున్నాయని, ఆయన బాధ ఆయనదని కేటీఆర్ అన్నారు. ఫిబ్రవరి లేదా మార్చిలో పార్టీ బహిరంగ సభ ఉంటుందని స్పష్టం చేశారు. వేసవి కాలం నుంచి పార్టీ సభ్యత్వ నమోదు ఉంటుందని తెలిపారు. అక్టోబర్‌లో బీఆర్ఎస్ అధ్యక్షుడి ఎన్నిక కూడా ఉంటుందని వెల్లడించారు. కేసీఆర్‌ను పార్టీ అధ్యక్షునిగా మొదట తానే ప్రతిపాదిస్తానని తెలిపారు.




# కొత్త ఏడాది- కొత్త తరం! ఇకపై పుట్టిన వారంతా 'జనరేషన్ బీటా'

**ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:**

2025 జనవరి 1 నుంచి మనకు కొత్త సంవత్సరం మాత్రమే కాదు, ఒక కొత్త తరం కూడా ప్రారంభమైంది. ఏమిటి కొత్త తరమా అని ఆశ్చర్యపోకండి! ఇది నిజమే. 2025 జనవరి 1వ తేదీ నుంచి పుట్టే పిల్లల్ని 'జనరేషన్ బీటా' గా పరిగణిస్తారు. అసలేంటీ 'జనరేషన్ బీటా'? ఎప్పటి వరకు పుట్టినవారిని ఈ తరంగా పరిగణిస్తారు? వారు ఎదుర్కొనబోయే సవాళ్లేంటి? తదితర విషయాలు తెలుసుకుందాం.

**జనరేషన్ బీటా?**

2025 జనవరి 1 నుంచి 2039 డిసెంబరు 31 వరకు జన్మించిన పిల్లల్ని జనరేషన్ బీటాగా వ్యవహరించనున్నారు. ఈ జనరేషన్ బీటా పిల్లలు ప్రపంచ జనాభాలో 16 శాతం ఉంటారని అంచనాలు ఉన్నాయి. వీరిలో చాలా మంది 22వ శతాబ్దపు ఆవిర్భావాన్ని చూడగలుగుతారు. డిజిటల్ టెక్నాలజీని చూసిన జెనరేషన్ జెడ్‌లా కాకుండా, జెన్ బీటా పిల్లలు సాంకేతిక పురోగతి, ముఖ్యంగా కృత్రిమ మేధ (ఏఐ), ఆటోమేషన్ వారి దైనందిన జీవితంలో ప్రధాన భాగంగా ఉంటాయి.

**సాంకేతిక ప్రపంచంలో జనరేషన్ బీటా**

వాతావరణ మార్పులు, గ్లోబల్ వార్మింగ్ వంటిని జనరేషన్ బీటా పిల్లల జీవితాలను ప్రభావితం చేసే ముఖ్యమైన సమస్యలని మోనాశ్ సెంటర్ ఫర్ యూత్ పాలసీ అండ్ ఎడ్యుకేషన్ ప్రాక్టీస్ డైరెక్టర్ లూకాస్ వాల్ష్ తెలిపారు. అయితే ఈ పిల్లలు పెరిగేకొద్దీ, వారు అనేక సామాజిక సవాళ్లతో పోరాడుతున్న ప్రపంచాన్ని చూడాల్సి వస్తుందని పేర్కొన్నారు. జనరేషన్ బీటా పూర్తిగా సాంకేతిక ప్రపంచంలో పెరుగుతారని అభిప్రాయపడ్డారు.

**ప్రతి 14 ఏళ్ల ఒకసారి జనరేషన్ ఛేంజ్!**

1997 నుంచి 2010 సంవత్సరాల మధ్య పుట్టిన వాళ్లను జెనరేషన్ జెడ్ కాగా, 2010 2024 మధ్య పుట్టిన పిల్లలను జెన్ ఆల్ఫా అని, ఇప్పుడు 2025 జనవరి 1వ తేదీ నుంచి 2039 డిసెంబర్ 31వ తేదీ వరకు పుట్టబోయే వారిని జెన్ బీటాగా వ్యవహరించనున్నారు. ఇలా ప్రతి 14 ఏళ్లకొకసారి జనరేషన్ మారుతూ ఉంటుంది. జనరేషన్ ఆల్ఫా 2024 డిసెంబరు 31తో ముగిసింది.



# న్యూ ఇయర్ ఫ్యాన్స్‌కి షాక్ ఇచ్చిన ఇల్లి బేబ్..!

గోవా బ్యూటీ ఇలియానా న్యూ ఇయర్ నాడు ఫ్యాన్స్ కి షాక్ ఇచ్చింది. తన బోయ్ ఫ్రెండ్ మైఖేల్ ని పెళ్లాడిన అమ్మడు ఒక బాబుతో ఎంచక్కా హ్యాపీ ఫ్యామిలీ లైఫ్ ని ఎంజాయ్ చేస్తుంది. అంతకుముందు తన ఫోటో షూట్స్ తో ఫాలోవర్స్ ని ఆకట్టుకునే అమ్మడు ఈమధ్య ఎక్కువగా సోషల్ మీడియాలో ఉండట్లేదు. ఐతే అందుకు కారణం ఏంటన్నది ఆమె బయట పెట్టింది. మైఖెల్ తో పాటు తన బాబుతో ఫుల్ టైం కేటాయిస్తున్న ఇలియానా 2024 లో జరిగిన విశేషాలతో ఒక స్పెషల్ వీడియో చేసింది. ఆ వీడియోలో అమ్మడు రెండోసారి ప్రెగ్నెన్సీ అయిన విషయాన్ని వెల్లడించింది.ఇలియానా రెండోసారి తల్లి కాబోతుందని తెలిసి ఆమె ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. హీరోయిన్ గా కెరీర్ కు ఫుల్ స్టాప్ పెట్టిన ఇల్లి బేబ్ కొన్నాళ్లు సోలోగానే కనిపించింది. ఐతే మైఖెల్ తో ప్రేమాయణం సాగించి పెళ్లికి ముందే తల్లైంది. బాబు పుట్టాక పెళ్లి చేసుకున్న ఇలియానా మళ్లీ ఇప్పుడు రెండోసారి గర్భం దాల్చింది. ఈ విషయాన్ని ఆమె 2024 డైరీ స్పెషల్ వీడియోలో చెప్పకొచ్చింది. ఒకప్పుడు తెలుగులో స్టార్ హీరోయిన్ గా ఒక ఊపు ఊపేసింది ఇలియానా. టాలీవుడ్ స్టార్ హీరోలందరితో అమ్మడు కలిసి నటించింది. అంతేకాదు సౌత్ లో వచ్చిన క్రేజ్ తోనే బాలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. ఐతే అక్కడ మాత్రం ఇలియానాకు ఆశించిన స్థాయి రెస్పాన్స్ రాలేదు. సౌత్ సినిమాల కన్నా బాలీవుడ్ లో గ్లామర్ షోలో కూడా రెచ్చిపోయినా కూడా అమ్మడికి కాలం కలిసి రాలేదు. ఐతే మళ్లీ సౌత్ సినిమాల్లో ప్రయత్నాలు చేసినా లాభం లేకుండా పోయింది.15 ఏళ్ల క్రితం ఇలియానా టాలీవుడ్ లో వరుస సినిమాలు చేస్తూ క్రేజీ ఫ్యాన్స్ ని ఏర్పరచుకుంది. ఐతే తెలుగులో స్టార్ ఇమేజ్ ఉన్నటైం లో బాలీవుడ్ ఆఫర్ రాగానే అక్కడకి చెక్కేయడంతో ఇక్కడ మేకర్స్ హర్ట్ అవ్వడంతో తిరిగి ఛాన్స్ ల కోసం వచ్చినా అమ్మడిని పట్టించుకోలేదు. ఐతే ఇలియానా ఫ్యామిలీ లైఫ్ ని ఎంజాయ్ చేస్తూ ఇలా అడపాదడపా సోషల్ మీడియాలో తన ఫ్యాన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది. ఐతే ఇలియానా ప్రెగ్నెన్సీ వార్త విన్న అమ్మడి ఫ్యాన్స్ ఎలా రియాక్ట్ అవ్వాలో తెలియక సైలెంట్ గా ఉన్నారు.



# వీరమల్లు మాట వినాలి

అగ్ర కథానాయకుడు పవన్‌కల్యాణ్ యోధుడిగా నటిస్తున్న చిత్రం 'హరి హర వీర మల్లు'. నిధి అగర్వాల్ కథానాయిక. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో మొదలైన ఈ సినిమాని, యువ దర్శకుడు జ్యోతికృష్ణ పూర్తి చేస్తున్నారు. ఎ.దయాకర్ రావు నిర్మాత. రెండు భాగాలుగా రానున్న సినిమా ఇది. తొలి భాగం 'హరి హర వీరమల్లు: పార్ట్ -1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులోని 'మాట వినాలి...' అంటూ సాగే పాటని ఈనెల 6న విడుదల చేయనున్నట్టు సినీ వర్గాలు ప్రకటించాయి. కొత్త ఏడాది ఆరంభం సందర్భంగా పాట విడుదల తేదీని ఓ పోస్టర్‌తోపాటుగా ప్రకటించింది చిత్రబృందం. ఈ పాటని పవన్‌కల్యాణ్ స్వయంగా ఆలపించారు. ఎం.ఎం.కీరవాణి స్వరకర్త. బాబీ దేవోల్, అనుపమ్ ఖేర్, నాజర్, రఘుబాబు తదితరులు కీలకపాత్రలు పోషించిన ఈ చిత్రం ఈ ఏడాది మార్చి 28న తెలుగు, తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో విడుదల కానుంది.

## sports స్పోర్ట్స్



# రిషబ్ పంత్‌కు బిగ్ షాక్..

# టెస్టుల నుంచి ఔట్?

భారత వికెట్ కీపర్ రిషబ్ పంత్‌కు సెలక్టర్లు బిగ్ షాక్ ఇచ్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో దారుణంగా విఫలమవుతున్న పంత్ ను టెస్టు జట్టునుంచి తప్పించబోతున్నట్లు వార్తలొస్తున్నాయి. ముఖ్యంగా బాక్సింగ్ డే టెస్టులో మ్యాచ్ గెలిపించడమో లేక డ్రా చేయడంలో కీలక పాత్ర పోషిస్తాడని భావించగా అనవసరమైన చెత్త షాట్స్ ఆడి ఔట్ కావడంతో కోచ్ తో సహా సెలక్టర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. స్వదేశంలోనూ న్యూజిలాండ్ తో జరిగిన సిరీస్ లో విఫలం అయినప్పటికీ అవకాశాలు ఇస్తున్నా నిలదొక్కుకోవట్లేదంటూ మెనేజ్ మెంట్ గుర్రుగా ఉంది.

అయితే భారత్, ఆస్ట్రేలియా మధ్య జనవరి 3 నుంచి సిడ్నీ వేదికగా 5వ టెస్టు మొదలుకానుంది. ఈ మ్యాచ్ డబ్ల్యూటీసీకి కీలకం కానుండగా బీజీటీ సిరీస్ కూడా 2-2తో సమం అవుతుంది. ఈ క్రమంలో కోచ్ గంభీర్ కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. పంత్ 37, 1, 21, 28, 9, 28, 30 స్కోర్లకే పరిమితం కాగా.. అతన్ని తుది జట్టు నుంచి తప్పించాలని భావిస్తున్నారట. పంత్ కు బదులు ధ్రువ్ జురెల్ కు అవకాశం ఇవ్వాలని యోచిస్తున్నారట. 5వ టెస్టులో సర్ఫరాజ్ ను కూడా తీసుకునే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది.



# నితీశ్ రెడ్డి జీనియస్.. ఆస్ట్రేలియా బౌలర్లకు భయపడలేదు

బోర్డర్-గావస్కర్ ట్రోఫీ లో తెలుగు కుర్రాడు నితీశ్‌కుమార్ రెడ్డి అద్భుతమైన ఆటతీరు కనబరుస్తున్న సంగతి తెలిసిందే. క్లిష్ట సమయాల్లో కీలక ఇన్నింగ్‌స్‌లు ఆడుతూ జట్టుకు ఆపద్బాంధవుడిలా మారుతున్నాడు. మెల్‌బోర్న్ వేదికగా జరిగిన నాలుగో టెస్టులో తొలి ఇన్నింగ్‌స్‌లో ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి నితీశ్ (114; 189 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్స్) శతకం బాదేశాడు. దీంతో అతనిపై ప్రశంసల జల్లు కురుస్తోంది. నితీశ్ జీనియస్ అని, ఏ ఆస్ట్రేలియన్ బౌలర్‌కూ భయపడలేదని ఆసీస్ మాజీ కెప్టెన్ మైఖేల్ క్లార్క్ ప్రశంసించాడు.'ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్ చేస్తున్న ఈ కుర్రాడు జీనియస్. ఈ సిరీస్‌లో అంచనాల్లేకుండా బరిలోకి దిగి రాణిస్తున్నాడు. అతను 21 ఏళ్ల వయసులోనే టీమ్‌ఇండియాకు ప్రధాన బ్యాటర్‌లా మారిపోయాడు. నితీశ్ ఏ ఆస్ట్రేలియన్ బౌలర్‌కూ భయపడలేదు. ఓపికగా ఉండాల్సిన సమయంలో ఓర్పును ప్రదర్శించాడు. టెయిలెండర్లతో కలిసి బాగా బ్యాటింగ్ చేశాడు. అతను తన ఉద్దేశాన్ని చాటాడు. బ్యాటింగ్, బౌలింగ్‌తోపాటు ఫీల్డింగ్ కూడా బాగా చేస్తాడు. నితీశ్ ఆరో స్థానానికి సరిగ్గా సరిపోతాడు. ఆసీస్‌తో చివరి టెస్టులో భారత్‌కు అతను కీలకమవుతాడు' అని మైఖేల్ క్లార్క్ వివరించాడు. ఇక, మెల్‌బోర్న్ టెస్టులో విజయంతో సిరీస్‌లో ఆసీస్ 2-1తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఐదో (చివరి) టెస్టు జనవరి 3 నుంచి సిడ్నీ వేదికగా ప్రారంభంకానుంది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్‌ను 2-2తో సమం చేయాలని టీమ్‌ఇండియా పట్టుదలతో ఉంది.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2013/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in